# 12న జిల్లాకు సీఎం కేసీఆర్

**- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే వనమా**



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెలలో నూతనంగా మరో 3సమీకృత జిల్లా కలెక్టరేట్లు ప్రారంభం కానున్నాయి. 12న ఉదయం మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్‌ను సీఎం ప్రారంభించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. సంక్రాంతి పండుగ తర్వాత 18న ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్‌ను సీఎం ప్రారంభించనున్నారు.

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 09, జనవరి 2023 | 16 పేజీలు

# ఘోర.. ప్రమాదం



- డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- ముగ్గురి మృతి
- నలుగురికి గాయాలు
- మృతులంతా ఖమ్మం వాసులు







**ఖమ్మం క్రైం జనవరి 8 ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (65)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెంది మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఖమ్మంకు చెందిన ఒకే కుటుంబా నికి చెందిన బంధువులు హైద్రాబాద్‌లో జరిగే వలీమా డిన్నర్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో

2లో...



2లో...

# రాబోవు కురుక్షేత్ర యుద్ధానికి నేను సిద్ధం..!

- ప్రజలు కోరుకున్నది చేసి చూపిస్తాం..
- వారి దీవెనలే నా ఎదుగుదలకు మూల కారణం
- జగనన్న ఆశీస్సులతోనే రాజకీయాల్లోకి వచ్చా
- రైట్ ఛాయిస్ అకాడమీ సెమినార్‌లో మాజీ ఎంపీ పొంగులేటి

**ఖమ్మం, ప్రభాతవార్త**

యావత్తు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో... కోరుకునేదాన్ని.. తప్పకుండా రాబోయే రాజకీయాల్లో... రాబోయే చదరంగంలో... రాబోయే కురుక్షేత్రంలో

# రామా.. ఇదేమి రుచిరా..

- రామాలయంలో బూజు పట్టిన లడ్డూల విక్రయం
- సిబ్బందిపై భక్తుల ఆగ్రహావేశాలు
- లడ్డూల తయారీలో గుత్తేదారుల చేతివాటం
- తీరు మారని దేవస్థాన సిబ్బంది
- భక్తుల మనోభావాలను పట్టించుకునే నాధుడు ఎవ్వరూ



2 లో..






# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

హైద్రాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుం డగా నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం సమీ పంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొని అదు పు తప్పి పక్కనేవున్న చెట్టును ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఎం.డి.ఇద్దాత్(21), ఎస్.కె.సమీపర్(21), ఎస్.కె. యాసిన్ (18)లు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా ప్రమాదంలో మరో నలుగురు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన మహ్మద్ సోహైల్ సొంత సోదరిని హైద్రాబాద్‌కు ఇచ్చి వివాహం జరిపించగా హైద్రాబాద్‌లోని మోయినాబాద్‌లో జరిగిన వలీమా డిన్నర్‌కు ఖమ్మం నుంచి హైద్రాబాద్‌కు ఇన్నోవా కారులో తరలివెళ్లారు. శనివారం రాత్రి ఫంక్షన్‌ను చూసుకొని అదేరాత్రి తిరిగి ఖమ్మంనకు బయలుదేరారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో కట్టంగూర్ మండలంలోని ఎరసానిగూడెం స్టేజిసమీపంలోనికి చేరుకునే సరికి వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం డివైడర్‌ను ఢీకొట్టి చెట్టును తాకి బోల్తాపడింది. దీంతో కారులోవున్న ఎండి ఇద్దాత్, ఎస్.కె.సమీర్, ఎస్.కె.యాసిన్‌లు తీవ్రంగా గాయపడి అక్కడేకక్కడే మృతిచెందగా డ్రైవర్ అర్షద్‌అలీ, ఎస్.కె.కలీమ్, ఎస్.కె.సలీమ్‌లు గాయపడగా వారిని నార్కట్‌పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈప్రమాదంలో మహ్మద్ సోహైల్, ఎం.డి.అత్తార్, ఎస్.కె.ఆరిఫ్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా ప్రమాదానికి డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తే కారణమని తెలుస్తుంది. మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం శవాలను మృతుల కుటుంబాలకు అప్పగించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

# రాబోవు కురుక్షేత్ర యుద్ధానికి నేను సిద్ధం..!

(మొదటి పేజీ తరువాయి..)

ఖచ్చితంగా చేసి చూపిస్తానని... కురుక్షేత్ర యుద్ధానికి మీ శీనన్న సిద్ధంగా ఉన్నాడని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్లో రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది నిరుద్యోగులతో ఆదివారం ఏర్పాటు చేసిన సెమినార్‌కు పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కల్లూరు మండలం నారాయణపురం అనే చిన్న గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన నేను చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ దినదినాభివృద్ధి జరిగి భగవంతుడి దయతో ఆర్థికంగా నిలదొక్కుకున్నా.. ఆ తర్వాత 2013 ఫిబ్రవరి 23వ తేదీన దివంగత ముఖ్యమంత్రి రాజేఖర్‌రెడ్డి తనయుడు జగన్న ఆశీస్సులతో రాజకీయాల్లోకి రావడం జరిగింది. రాజకీయాల్లోకి వచ్చిన 13 నెలల అనతి కాలంలోనే ప్రజల ఆశీస్సులు,దీవెనలతో ఎంపీగా గెలిచాను. నిత్యం ప్రజలతోనే ఉంటూ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం ద్వారా వారికి చేయాల్సింది చేశాను. ప్రభుత్వం ద్వారా కాని, వాటిని వ్యక్తిగతంగా చేసి చూపాను. గడిచిన నాలుగు సంవత్సరాలుగా నాకు ఎటువంటి పదవులు లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటూ వారికి తోడు, నీడగా.. అండగా ఉంటూ కష్టం వస్తే మీశీనన్న ఉన్నాడనే నమ్మకాన్ని, భరోసా కల్పించాను. ఈనాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గడప తట్టినా శీనన్న మాయన్న... శీనన్న ఈ ఇంటి బిడ్డ.. మా ఇంటి బిడ్డ అనే వారు లక్షలాది మంది ఉన్నారు. వారి ఆశీస్సులతో రాబోవు ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేసి తీరుతాను.

**విద్యతోనే ఏదైనా సాధ్యం..**

ఈ ప్రపంచంలో దేనైనా సాధించగల ఒకే ఒక్క ఆయుధం విద్య మాత్రమే. అలాంటి విద్యలోరాణించి మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. మన తల్లిదండ్రులు పడిన కష్టనష్టాలు మనం మన పిల్లలు పడకూడదనే ఆలోచనతో ముందుకు సాగాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు. రాష్ట్రస్థాయిలోనే రైట్ ఛాయిస్ అకాడమీ నిరుద్యోగుల బెస్ట్ ఛాయిస్‌గా ఎదిగిందంటే అ ఘనత అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్‌కు దక్కుతుంది. ఆయనకున్న నిబద్ధత,క్రమ శిక్షణ దీనికి ప్రధాన కారణం. అలాంటి నిబద్ధత, క్రమశిక్షణను మీరు కూడా పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిరుద్యోగులను ఉద్దేశించి పొంగులేటి ప్రసంగించారు.



# ఆధ్యాంతం .. రామమయం

## -ప్రముఖ వైద్యులు డా.సుదర్శన్, జయభారతి దంపతుల ఆధ్వర్యంలో రాపత్తు మహోత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలు ఏడవ రోజు బ్రిడి సెంటర్‌లో గల శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవాలయం (శ్రీరామదూత మండపం) వద్ద పట్టణంలోని జయభారతి వైద్యశాల యాజమాన్యం డా.సుదర్శన్‌రావు,డా. జయభారతి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి రాపత్తోత్సవం కన్నులపండువగా జరిగింది. అదేవిధంగా విదియ తిధి పూర్తి పుష్యమి మాసాన్ని పురస్కరించుకుని అర్చకస్వాములు పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో హనుమద్ వాహనం శ్రీరామ స్వామిని ఆశీనులను చేసి మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా పేళుళ్ళ మధ్య అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహల నడుమ జరిగింది. ఈ ఉత్సవాన్ని డా.సుదర్శన్‌రావు,డా. జయభారతిల కుటుంబసభ్యులు, పట్టణంలోని ప్రముఖ వైద్యులు, విద్యావేత్త చావా లక్ష్మీనారాయణ,పురప్రముఖులు అనేక మంది భక్తులు పాల్గొని కన్నులారా వీక్షించి తరించారు.

# రామా.. ఇదేమి రుచిరా..

భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో భక్తులకు విక్రయించే స్వామివారి ప్రసాదం (లడ్డూలు) బూజు పట్టి సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. సెలవు దినాలలో వివిధ రాష్ట్రాల నుండి అనేకమంది భక్తులు అధిక స్థాయిలో శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటారు. ఇటీవల 02వ తేదీ సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్తరద్వార దర్శనం సందర్భంగా భక్తులు తాకిడిని దృష్టిలో ఉంచుకుని భారీస్థాయిలో ప్రసాదాలను (లడ్డూలు) తయారు చేశారు. లడ్డూలు నాణ్యత లేకపోవడం, ప్రసాదాల తయారీలో ఆధ్యాత్మికను క్రోధీకరించడం విఫలం కావడం వంటి కారణాల భక్తులు స్వామి వారి ప్రసాదాల పట్ల ఆసక్తి చూపించలేదు. దీనితో ప్రసాదాల విక్రయం గణనీయంగా పడిపోయింది. అప్పుడు తయారు చేసిన లడ్డూలనే దేవస్థాన విక్రయ కౌంటర్ నందు భక్తులకు విక్రయిస్తుండగా లడ్డూలు దుర్వాసనతో పాటు బూజుపట్టి ఉండడంతో భక్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. సుదూర ప్రాంతాల నుండి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని సాక్షాత్తు శ్రీస్వామి వారి అనుగ్రహంగా భావించి స్వీకరించే ప్రసాదాల విషయంలో దేవస్థానం అధికారుల పనితీరుకు భక్తులతో పాటు విశ్వహిందూ పరిషత్, మహిళా సంఘాలు తీవ్రస్థాయిలో ఆగ్రహాలను వ్యక్తం చేశారు.

**-లడ్డూల తయారీలో గుత్తేదారుడి చేతివాటం**

భద్రాచలం, తిరుపతి, విజయవాడ వంటి నగరాలలో ఉన్న ప్రముఖ దేవస్థానాలకు విచ్చేయు భక్తులకు దేవుడిని దర్శించుకున్న తరువాత ఆహా ఎంతో రుచి రా .. దొరుకునా ఇటువంటి ప్రసాదం అని తలుస్తూ ప్రసాదాల లడ్డూలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఆస్వాదిస్తూ తమ కుటుంబసభ్యులతో పాటు, స్నేహితులకు అధికంగా కొనుగోలు చేసి పంచిపెడుతుంటారు. దీని వలన పుణ్యం తధిస్తుందని, దేవుడి దర్శనానికి వెళ్ళి వచ్చామని, అందరికి గొప్పగా చెప్పుకుంటారు. అంత పవిత్రమైన దేవాలయాల్లో ఒక్కటైన దక్షిణ అయోధ్యగా పేరుపొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో లడ్డూల ప్రసాదం తయారీలో గుత్తేదారి చేతివాటంపై అనేక




విమర్శలు వినిపిస్తున్నాయి. రామాలయంలో లడ్డూల తయారీ కేంద్రం నుండి ఎటు చూసినా రెండు పర్లాంగులు వరకు నెయ్యితో కూడిన సుగంధ ద్రవ్యాల వాసన వెదజల్లుతూ .. చుట్టూ ప్రాంతాల ప్రజలందరికి నోటిలో లాలజలం వస్తూ మొత్తం ఆధ్యాత్మికతను సంతరించుకుని ఉండేది. ప్రస్తుతం విక్రయ కేంద్రాలలో విక్రయించే లడ్డూల ప్రసాదాన్ని సేకరించిన భక్తులు ఇదేమి రుచి రా .. ఇది దేవస్థానం ప్రసాదమేనా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇటీవల ఇటువంటి సువాసనలను వచ్చిన దాఖాలలు లేవు. బయట బజారులో తినుబండారాల షాపుల్లో విక్రయించే లడ్డూలకు, దేవస్థానం విక్రయించే లడ్డూలకు దగ్గర పోలికను కలిగి ఉన్నదని భక్తులు ఆరోపిస్తున్నారు. రామాలయానికి విచ్చేసే భక్తులు పరమ పవిత్రంగా భావించే స్వామి వారి ప్రసాదాల యొక్క విశిష్టతను కాపాడడంలో జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రామభక్తులు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-తీరు మారని దేవస్థాన సిబ్బంది**


నిత్యం దేవస్థానంలో రకరకాల విమర్శలతోను, అవినీతి తోను ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవస్థాన సిబ్బంది ఆదివారం మరోమారు భక్తుల ఆగ్రహావేశాలకు గురయ్యారు. ముక్కోటి సందర్భంగా తయారు చేసిన లడ్డూలు చెడిపోయినా .. కాసుల కక్కుర్తితో ప్రసాదాల విక్రయ కేంద్రంలో విక్రయించి భక్తుల ఆగ్రహావేశాలకు లోనయ్యారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ఆధ్యాత్మికతను పెంపొందించాల్సిన దేవస్థానం సిబ్బంది పనితీరు నానాటికి మెరుగపడాల్సింది పోయి విమర్శలకు లోనవ్వడం దేవస్థాన అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. భద్రాచలం దేవస్థానంలో జరుగుతున్న సిబ్బంది నిర్వాకం ... అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నత స్థాయి అధికారులు దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. సంవత్సరాలు తరబడి ఇదే దేవస్థానంలో పాతుకుపోయిన



ఉద్యోగులను బదిలీలు చేసి ఇతర దేవాలయాల్లో పనిచేసే సిబ్బందితో కార్యకలాపాలు నిర్వహిస్తే పనితీరు మెరుగుపడుతుందని, భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు, సౌకర్యాలు అందుతాయని భక్తులు కోరుతున్నారు.

**-భక్తుల మనోభావాలను పట్టించుకునే నాధుడు ఎవ్వరు ..?**

రామా ... నీ భక్తుల మనోభావాలను కాపాడే నాధుడే కరువయ్యారా ... సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడే మరో అవతారమెత్తి వస్తే కానీ దేవస్థానం అధికారుల పనితీరు మారదా ..? అని భక్తులు వేడుకుంటున్నారు. దేవస్థానం సిబ్బందిని ఒకపక్క, అధికారులను మరో పక్క సమన్వయం చేస్తూ భక్తులకు ఆధ్యాత్మికతో కూడిన దర్శనభాగ్యాలను కల్పించాల్సిన కార్యనిర్వహణాధికారి మెతక వైఖరి కారణంగా పాలక గాడి తప్పిందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో పనిచేసిన "ఆజాద్" లాంటి కార్యనిర్వహణాధికారి వస్తే కానీ దేవస్థానం సిబ్బంది పనితీరు మారదని ప్రజాప్రతినిధులు అంటున్నారు. లేదా పాలకవర్గం ఏర్పాటు చేసి పాలకవర్గం ఆధ్వర్యంలో రామాలయం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



## కార్పెంటర్ ఖాదర్ ఆకస్మిక మృతిపట్ల ఎమ్మెల్యే సండ్ర తీవ్ర సంతాపం

**కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణానికి చెందిన కార్పెంటర్స్ పట్టణ కోశాధికారి షేక్ ఖాదర్ (50) రెండు రోజుల క్రితం మృతిచెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఖాదర్ మృతి పట్ల తీవ్ర సంతాపం, విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్మి, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ రావి సూర్యనారాయణ, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అలీ, ఇసాక్, సయ్యద్ గౌస్, హనీఫ్, నభి, ఎస్డీ జాని, రాచమళ్ళ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు ఉబ్బన వెంకటరత్నం, దార్ల నరసింహారావు, న్యాయవాది పప్పుల రత్నాకర్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా సర్వే ద్వారా బడి బయట ఉన్న పిల్లల గుర్తింపు

**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పింజరమడుగు తండా హ్యాబిటేషన్‌లో సీఆర్పీ గుగులోత్ మోహన్ ఇంటింటా సర్వేను ఆదివారం నిర్వహించారు. ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెచ్ఎం ఆదేశాల మేరకు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వేను నిర్వహించారు. బడి బయట అంగవైకల్యం కలిగిన ముగ్గురు పిల్లలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా సీఆర్పీ మోహన్ తెలిపారు. ఈ నెల 18 వరకు బడి బయట పిల్లలను గుర్తించుటకు సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. సర్వే ద్వారా గుర్తించిన బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం జరుగుతుందన్నారు. తద్వారా బాల కార్మిక వ్యవస్థను నియంత్రించడం జరుగుతుందన్నారు. సర్వే విజయవంతానికి, బడి ఈడు కలిగిన బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.



## విజయవంతంగా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వార్షికోత్సవం

**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 23వ, వార్షికోత్సవంను కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బందెల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్‌రెడ్డి సారధ్యంలో పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. వేడుకలను ముఖ్య అతిథులుగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఏ.అమృతరావు, రాష్ట్ర ప్రచార సహాయ కార్యదర్శి కుందోజు లక్ష్మణాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దారా సుందర్‌రావు, ఖమ్మం నగరానికి చెందిన వైద్యులు కె.శ్రీనివాస్‌రెడ్డి, కె. భాస్కర్, భరత్‌బాబు, బాలభాస్కర్‌రెడ్డి, కరీం లు ఆదివారం ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు. గ్రామీణ వైద్యులు నిబంధనలకు లోబడి బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తూ వృత్తికి వన్నెతెచ్చి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఆరోగ్యం, స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించి చైతన్య పరుస్తుండటం ప్రశంసనీయమన్నారు. కోవిడ్ విజృంభణ సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 20వేలు అందించి బాధితులకు బాసటగా నిలిచారన్నారు. ఆర్ఎంపీలు ప్రజలకు మాస్కులు, శానిటైజర్లు, బియ్యం, నిత్యావసర సరుకులను అందించి ఆదుకోవడలో స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ప్రజలకు ఒకవైపు ఆరోగ్య అవగాహన కల్పిస్తూ మరోవైపు ప్రథమ చికిత్స కూడా సకాలంలో అందించి వారి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకల్లో మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.నాగేశ్వరరావు, ఎల్.మహబూబ్‌రెడ్డితో పాటు ఉపాధ్యక్షులు డీ.రాము, కోశాధికారి రచ్చ అప్పారావు, ప్రచార కార్యదర్శి జి.రమేష్, గౌరవ సలహాదారులు సీహెచ్ క్రిష్ణదాస్, సహాయ కార్యదర్శులు టి.బాబురావు, వి.రాధాకృష్ణ, కె.కొండల్, ఇమామ్, ఉపేందర్, వెంకన్న, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.





## భట్టు బంజారా చైతన్య వేదిక సరస్వతి పుత్రుల సంఘం అభివృద్ధికి కృషి

**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

భట్టు బంజారా చైతన్య వేదిక సరస్వతి పుత్రుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీని రాష్ట్ర కమిటీ ప్రకటించింది. కామేపల్లి మండలం ముగ్గిగూడెం వద్ద ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చైతన్య వేదిక సదస్సు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసి ప్రకటించారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారానికై ఎవరైతే పైకి వచ్చి సమిష్టిగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతి అభివృద్ధి కొరకు అందరూ కలిసి మెలసి ఉండాలని పడో పాడవో జాతేనా బడవో అనగా చదువు చదివించు జాతికి అభివృద్ధి వరుచు అనే సిద్ధాంతంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జిల్లా కమిటీని కూడా నియమించారు. జిల్లా అధ్యక్షులుగా గరిడేపల్లికి చెందిన భట్టు రాము, ప్రధాన కార్యదర్శిగా డాంగి శ్రీను, ఉపాధ్యక్షులుగా పేంటియా, దేదావత్ శంకర్, కోశాధికారిగా చిట్టిబాబు, కార్యదర్శిగా వీరు, కార్యవర్గ సభ్యులుగా రవి, రాందాస్, నాగ, వినాయక, కిషన్, చందర్, వెంకన్న, పెంతీయ, సీతారాం, రమేష్, రాందన్, భీమాలు పాల్గొన్నారు. నూతన కమిటీల అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘ అభివృద్ధికి పాటుపడాలని, హక్కుల సాధనకు తోడ్పడాలని భట్టు బంజారాలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు భట్టు శంకర్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భట్టు రవి, రాష్ట్ర కార్యదర్శి భట్టు రాంజీనాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భట్టు అశోక్‌కుమార్, కోశాధికారి భట్టు నాగేశ్వరరావు, అధికార ప్రతినిధి భట్టు వీరన్న, రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు భట్టు రాంజీ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని మరింతగా బలోపేతం చేస్తామన్నారు. తద్వారా అభివృద్ధితోపాటు హక్కులను సాధించి ముందుకు సాగుతామన్నారు.





## నేరాలు-దారుణాలు

## మిషన్ భగీరథ నీళ్ళు రాక కొర్లగూడెం గ్రామస్థుల ఇబ్బందులు

**కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త**



గత వారం రోజుల నుండి కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన మిషన్ భగీరథ నీరు రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందు లెదుర్కొంటున్నారు. రామకృష్ణాపురం దాటాక మెయిన్‌రోడ్డులో పైప్ లీక్ కావడంతో నీళ్ళంతా వృధాగా పోయి, నీళ్ళు రావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పైప్ లీక్‌కు మరమ్మత్తులు చేయించాల్సిన మిషన్ భగీరథ అధికారులు స్పందించకపోవడంతో మిషన్ భగీరథ అధికారుల జాడేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లీక్‌కు మరమ్మత్తులు చేయించి మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## అన్నం ఫౌండేషన్‌కు నిత్యావసర సరుకులు వితరణ




**పెనుబల్లి, 8, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు మిట్టపల్లి సత్యనారాయణ కుమార్తె జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహాయంలో రూ. 5 వేలు విలువచేసే బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు ఆదివారం అన్నం ఫౌండేషన్‌కు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మిట్టపల్లి సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల మొగ్గుచూపడం అభినందనీయం



**పెనుబల్లి, జనవరి 8, ప్రభాతవార్త**

క్రీడల పట్ల యువత మొగ్గు చూపడం అభినందనీయం అని సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పెనుబల్లిలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరానికి ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని ఇస్తాయని, ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా సక్రమమార్గంలో నడిచేందుకు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్‌రావు, ఎన్‌వికె. ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఈవి రమేష్, చిలుకబత్తుల చెన్నారావు, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.




## బొల్లోజు అయోధ్యను పరామర్శించిన పలువురు నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8:



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారిని ఆదివారం పలువురు పరామర్శించారు. ఇటీవల అయోధ్యచారి సతీమణి అనసూర్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో మణుగూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి, ఏఎం చారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తి రాము, వేణు రెస్టారెంట్ యాజమాని లక్కం లక్ష్మీనారాయణ, హనుమాన్ గార్డెన్స్ యాజమాని శీలం వీర హనుమాన్, పినపాక నియోజకవర్గ మాదిగ ఐక్య వేదిక అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తిలు వెళ్లి ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఇస్తేనే...!

### పిడిఎస్ స్మగ్లింగ్ నియంత్రణ

పరకాల- ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డు మీద పంపిణి చేస్తున్న పీడీఎస్ బియ్యం అక్రమ దందాకు పునాదులు వేసింది. రూ.1 కిలో బియ్యం ప్రభుత్వాలు అందిస్తున్నాయి. అయితే కొన్నాళ్లు ఉచితంగా మరికొన్నాళ్ళు రూ. ఒక కిలో బియ్యం చొప్పున ఒకరికి ఆరు కిలో చొప్పున ఆయా కుటుంబ సభ్యులకు అందించి ఆదుకుంటూ వస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించిన సురేఖ రకం లాంటి బియ్యాన్ని అన్ని వర్గాల ప్రజలు వడుకొని తినేవారు. ప్రస్తుతం అందిస్తున్న బియ్యం తినడానికి యోగ్యంగా లేకపోవడంతో తమ రేషన్ కార్డు ద్వారా తీసుకున్న బియ్యాన్ని అక్రమ స్మగ్లింగ్ వ్యాపారులకు అందిస్తున్నారు. లేదా అమ్ముకుంటున్నారు. అనవచ్చు. అలా సేకరించిన బియ్యాన్ని అక్రమ బియ్యం మాఫియాలు ఆయా గ్రామాల్లో ఏజెంట్లను నియమించుకొని రూ.5 నుంచి రూ.8 వరకు చెల్లిస్తున్నారు. ఆ దొడ్డు బియ్యం లబ్ధిదారులు తినడానికి రుచికరంగా లేకపోవడంతో అమ్ముకోవాల్సిన దీన పరిస్థితిని పాలకులు కల్పించారు. ప్రస్తుతం మిల్లర్‌ల ద్వారా సేకరిస్తున్న బియ్యం ధరలోనే సన్న బియ్యం కూడా వస్తాయని పలువురు నిపుణులు చెప్పినప్పటికి పాలకులు ఆ వైపున దృష్టి సారించడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతిలేని పరిస్థితుల్లో ఆ దోడ్డు బియ్యాన్ని అమ్ముకొని సన్న బియ్యం ధర అధికరమైన ఖరీదు చేసుకుంటున్నారు. సన్న బియ్యం అందించడం ద్వారా పలకులు సంకల్పంతో పాటు ప్రజల ఆకలి కూడా తీరుతుందని అనుభవజ్ఞులు అంటున్నారు.

## బోనాలు సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక

### మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ

పరకాల, జనవరి 8, ప్రభాతవార్త

పట్టణంలోని గౌడ సంఘం అధ్యక్షుడు బండి సదానందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లీ బోనాల పండుగలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ పట్టణాల్లో గ్రామాల్లో సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. బోనాలు ముఖ్యంగా ఆదివారం అమ్మవారికి బోనం సమర్పిస్తారన్నారు. ప్రజలు ఎలాంటి రోగాల భారిన పడకుండా, పాడిపంటలు చల్లగా ఉండాలని అమ్మవారికి ప్రతి ఏటా బోనాలు సమర్పిస్తారు. అన్నారు.

# ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం

### -న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

పినపాక ప్రభాతవార్త:



పౌరులందరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామ పంచాయతీలో న్యాయ అవగాహన సదస్సును ఆదివారం ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యఅతిధిగా న్యాయమూర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. ప్రతి పౌరుడు బాధ్యతగా ఉంటూ తమ హక్కులను విధులను సక్రమంగా నిర్వహించాలంటే చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా చట్టాలను గౌరవించుకుంటూ చట్టాలకు లోబడి సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఏదైనా సమస్యలు తలెత్తినప్పుడు మంచి వాతావరణంలో చర్చలు జరుపుకొని రాజీమార్గంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. నిత్యం రోడ్ల ప్రమాదాలు జరుగుతున్న నేపధ్యంలో వాహనదారులు మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకుండా ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. వాహన యజమానులు వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను ఏ ఒక్కరు ప్రోత్సహించకూడదన్నారు. ముఖ్యంగా పేదలకు ఉచిత న్యాయ వ్యవస్థ సౌకర్యం ఉందని, ఉచిత న్యాయ సేవను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో న్యాయవాదులు పోశం భాస్కర్, వాసవి, లావణ్య, కెవ మధుసూదన్, నరసింహమూర్తి, కోర్టు సిబ్బంది కోటి, బుజ్జిబాబు, ఏడూళ్ళ బయ్యారం సీఐ రాజగోపాల్, ఎస్ఐ టివిఆర్ సూరి, పాండురంగపురం సర్పంచ్ భావతి, ఉపసర్పంచ్ సాంబశివరావు, అమరాం సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కలిసి పని చేయాలి

### -పినపాక గడ్డపైన కాంగ్రెస్ జెండ ఎగురవేయాలి

### -పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8:



ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ఉండి సమన్వయంతో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ పినపాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ కంచుకోట లాంటి పినపాక గడ్డమీద మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉంటుందని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో మైముద్దిన్‌ఖాన్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమురం కాంతారావు, బట్టారి విజయగాంధీ, పోలెబోయిన శ్రీవానీ, కణితి కృష్ణ, గాదె కేశవరెడ్డి, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, కొడిశాల రామనాథం, వోరుగంటి భిక్షమయ్య, కృష్ణారెడ్డి, ముత్యం చారి, రాంనర్సయ్య, నాగమణి, సౌజన్య, వరలక్ష్మీ, వెంకటనారాయణ, సాంబశివరావు, సత్యనారాయణ, సంపత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాకర్తలను అన్ని విధాలుగా అండగా ఉంటా

### పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలి

### ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే చల్లా సమావేశం

పరకాల, జనవరి 8, ప్రభాతవార్త



పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల మండలంలోని అలియాబాద్, కామారెడ్డి, పల్లె పోచారం వెల్లంపల్లి, పైడిపల్లి, గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు సమీక్ష సమావేశం శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలోని ప్రతి ఇంటింటికి తిరిగి ప్రతి కార్యకర్తకు వివరించాలని కోరారు. దేశంలో అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికులా కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ దేశంలోనే తిరుగులేని శక్తిగా మారబోతుందన్నారు. పనిపాట లేని బిజెపి నాయకులు గ్రామాల్లో చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పి కొట్టాలన్నారు. బిజెపి పేరు చెప్పుకొని గ్రామాలలో, వాడలలో తిరిగే నాయకులను వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏమేమి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయో ప్రశ్నించాలని కోరారు. అభివృద్ధికి సహకరించక బిజెపి నాయకుల మోచేతి నీళ్లు తాగే కొంత మంది నాయకుల మాటలను అసలు లెక్కలోకే తీసుకోవద్దన్నారు. బిజెపి నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గ్రామాల ముఖ్యనాయకులు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రవాణా రంగాన్ని నీరుగార్చే ఎంవీయాక్టు చట్టాన్ని సవరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కార్మికులను ఇబ్బంది పెట్టేటువంటి ఎంవీయాక్టు 2019చట్టాన్ని వెంటనే సవరణ చేయాలని ఎఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య అన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర జీవీజాత జనగామ జిల్లాకు చేరుకున్న సందర్భంగా కళ్లెం రోడ్డు కమాన్ నుంచి వందలాది వాహనాలతో ర్యాలీగా వెళ్లి మంగళహారతులు ఇచ్చి యాత్ర నాయకత్వానికి ఘనస్వాగతం పలికి ర్యాలీగా చౌరస్తాలోని అంబేద్కర్ వద్దకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికిపూలమాలవేసి అనంతరం ఏర్పాటుచేసిన సభకు ట్రాన్స్‌ఫోర్ట్ రంగం జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రవాణా రంగ జీవుజాత రథసారథులు ఎస్.వీరయ్య, పుప్పాల శ్రీకాంత్ మాట్లాడారు. రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు సాధనకై ఆర్‌టీసీ పరిరక్షణకై రవాణా రంగ కార్మికుల సంఘర్షణ్ యాత్రసాగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా స్వయం ఉపాధికోసం రవాణారంగంలో పనిచేస్తున్న కారినమకుల సంక్షేమంకోసం



సమగ్రమైన విధానంతో రవాణారంగం కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి ఆర్థికంగా వారిని ఆదుకోవాలని, దేశాభివృద్ధిలో కీలకమైన రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమంకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించే స్థితిలో లేవన్నారు. స్వయం ఉపాధికోసం బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుంచి అప్పులు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసి రవాణా రంగంలో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకోవడంకోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి పీఎఫ్, ఈఎస్ఐ, పనిభద్రత సరియైన పనిగంటలు కల్పించి వారిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రభుత్వాలు డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేయకుండా కొత్తకొత్త జీవోలు తీసుకొస్తూ చిన్నకారణాలకు వేలరూపాయలు జరిమానాలు విధిస్తున్నారని అన్నారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా రోడ్డువిస్తరణ మాత్రం పెరగడంలేదని, రోడ్ల నియామకాల గురించి ప్రజలకు కార్మికులకు ఎలాంటి అవగాహన ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. ప్రభుత్వం డ్రైవర్లను అప్రమత్తం చేయడానికి ఎలాంటి గుర్తింపు బోర్డులు లేవుకానీ స్పెషల్‌డ్రైవ్ పేరుతో అధికఫెనాల్టీలు వేయడం కోసం ప్రభుత్వం ఉత్సాహం చూపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కార్మికులను ఇబ్బంది పెట్టేటువంటి ఎంవీయాక్టు 2019చట్టాన్ని వెంటనే సవరణ చేయాలని వారు డిమాండ్‌చేశారు. ప్రతీరోజు రెక్కాడితేగాని డొక్కాడని రవాణరంగ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకలను కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఎస్‌రావు, సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి రమేష్, నతీష్‌కుమార్, రాంచంద్రం, సుధాకర్, గంగాధర్, సుంచు విజేందర్, గోపగోని రవిజేపీసీ, జేరిపోతుల కుమార్, సతీష్, జోగుప్రకాష్ బూడిద ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్ మహమ్మద్ అంత్యక్రియల ఆర్థిక సాయం



*బోనకల్, జనవరి 8, ప్రభాతవార్త :*

బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామంలో నిరుపేద వృద్దులు షేక్ లాల్‌మహమ్మద్ జాన్‌బీలు గత 15సంవత్సరాలు కాలం నుండి వారికి 2001 నుండి ప్రభుత్వం నుండి వృద్దాప్య పింఛను టెక్నికల్ ప్రాబ్లం వలన వృద్దాప్య పింఛన్ రాని సందర్భంలో అప్పటి సర్పంచి పారా నారాయణరావు సౌజన్యంతో ఆనాడు వారి ఆర్థిక పరిస్థితిని గుర్తించి వారికి వారి అన్న పారా నారాయణరావుచే ప్రభుత్వం నుండి పింఛను వచ్చేంత వరకు వారి ద్వారా ప్రతి నెల రూ. 500లు 15సంవత్సరాలు పాటు ప్రతి నెల వారి ఇంటికి పెన్షన్ పంపించారు. వృద్దులలో ఒకరైనటువంటి షేక్ లాల్‌మహమ్మద్ (80) సంవత్సరాలు మరణించినందున వారి అంత్యక్రియల కొరకు పారా నారాయణరావు మానవత్వం చాటుకొని వారి యొక్క ఆర్థిక వృద్దాప్యాన్ని గుర్తించి చనిపోయినటువంటి వారి కుటుంబానికి ఆదివారం వారి కుమార్తెలు కొడుకుకు అంత్యక్రియల కోస రూ. 6వేలు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, శాఖ కార్యదర్శి బమండి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు షేక్ షరీఫ్ ఖాసీం సాహెబ్, పఠాన్ కరిముల్లా, షేక్ మస్తాన్, షేక్ జానీ, పారా వెంకటేశ్వరరావులు పాల్గొని నారాయణరావు ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని అందజేసే వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా వాకర్స్ ఆత్మీయసమ్మేళనం



*మధిరటౌన్,జనవరి8(ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని వాకర్స్‌క్లబ్ కుటుంబసభ్యుల ఆత్మీయసమ్మేళనం ఆదివారం దెందుకూరులోని శ్రీరస్తు కళ్యాణమండపంలో ఆనందోత్స వాల నడుమ జరిగింది. క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ళబాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సభ్యులంతా సకుటుంబంగా హాజరై సాంస్కృతికకార్యక్రమాలను, పిల్లలకు ఆటలపోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ క్లబ్‌సభ్యులు ఆత్మీయంగా కలిసి ఉంటూ సామాజికసేవా కార్యక్రమాలతో పాటు నడకలో నడవడికలో ముందుంటామని అన్నారు.

## భరత్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన 'లింగాల'



*మధిరటౌన్,జనవరి8(ప్రభాతవార్త*

మధిర భరత్‌విద్యాసంస్థలు,శీలంపుల్లారెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో తయారుచేసిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ ఆవిష్కరించారు. 25ఏళ్ళుగా ఈప్రాంతంలో విద్యాసంస్థలను నిర్వహిస్తూ పేద,మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ వారి అభ్యున్నతికి కృషిచేస్తున్న కరస్పాండెంట్,డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ విద్యాలతలను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో నాయకులు బొగ్గులభాస్కర్‌రెడ్డి, కూనసరేందర్‌రెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి,రామన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## రైలుకిందపడి వ్యక్తి దుర్మరణం

*మధిర,జనవరి8(ప్రభాతవార్త*



మధిర రైల్వే జీఆర్‌పి పరిధిలోని మోటమర్రి–బోనకల్ రైల్వేస్టేషన్ల మధ్య గోవిందాపురం గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని రైలునుండి జారిపడి గుర్తుతెలియని(30) వ్యక్తి మృతిచెందినట్లు పోలీస్‌స్టేషన్ ఇంఛార్జ్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న జీఆర్‌పి సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. మృతుని వద్ద లభించిన రైలుటిక్కెట్ మేరకు ఇతని వద్ద విజయవాడనుండి భద్రాచలంరోడ్ స్టేషన్‌కు వెళ్లేందుకు తీసుకున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. కేసును ఖమ్మం జీఆర్‌పి ఎస్ఐ పి.భాస్కర్‌రావునమోదుచేయగా, మధిర హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని అన్నసేవాఫౌండేషన్ ఫౌండర్ శ్రీనివాసరావు,సిబ్బంది సహకారంతో ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈమృతుని గుర్తించి ఆచూకీ తెలిసిన వారు 9963641484,9440700041 కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని కోరారు.

## సారూ ఈ దోపిడి కానరట్లేదా...

### - పేరుకే ఎంఆర్పీలు...అమలుకు నోచుకోని వైనం

*ములకలపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త :*

మండలంలో ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆబ్కారీ శాఖ అధికారులు గంటపదంగా చెబుతున్నాపటికి అది ఆచరణలో నోచుకోవడం లేదు. వైన్స్ నిర్వహకులు మద్యం ప్రియులు ఇష్టంగా సేవించే ప్రధాన బ్రాండ్లను లైసెన్స్ దుకాణాలల్లో అందుబాటులో ఉంచకుండా బెల్టు దుకాణాలకు తరలిస్తూ, అధిక ధరలను ప్రోత్సహిస్తున్నారు. సరుకు వచ్చిన వెంటనే బెల్టు దుకాణాలకు తరలిస్తూ, లైసెన్స్ దుకాణాల్లో వినియోగదారుడికి అవసరమైన బ్రాండ్లు ఉంచడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఆదివారం మండలంలోని జగన్నాధపురం లైసెన్స్ షాపు ఎదుట పెద్ద ఎత్తున ఆటోలు,ద్విచక్ర వాహనాలు సరుకుకోసం వేచి ఉండటం ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

రాష్ట్ర ఎక్సైజ్ పాలసీ ప్రకారం లైసెన్స్ దుకాణాలల్లో తప్ప మరెక్కడా మద్యం నిల్వ ఉండకూడదు.నిబ్బంధనాలకు విరుద్ధంగా లక్షల విలువచేసే మద్యం సీసాలు ఇక్కడ అనాదికరికంగా బెల్టు షాపుల్లో నిల్వ ఉంచుతూ, అధిక ధరలకు విక్రయాలు జరపడం బహిరంగ రహస్యం.లైసెన్స్ దుకాణాల్లోనే ప్రధాన బ్రాండ్లన్ని బెట్టు దుకాణాలకు తరలిస్తూ వినియోగదారులు ఇష్టంగా సేవించే ప్రధాన బ్రాండ్లకు వైన్స్ నిర్వహకులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మద్యం ప్రియులు ఇవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ దోపిడిపై సారూ దృష్ట సారించండి అంటూ మండల వాసులు, మద్యం ప్రియులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

## ఆశ్రమాల్లో దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ



*బోనకల్, జనవరి 8, (ప్రభాతవార్త :*

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బోయినపల్లి రామకృష్ణ, మాదవి దంపతుల కుమార్తె ప్రియాంక 13వ పుట్టినరోజు సందర్భంగా పలు ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. స్థానిక శాంతి నిలయంలో శాంతినికేతన్ అదే విధంగా ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ వృద్దాశ్రమంలో, మధిర తెరిసా మానసిక వికలాంగుల ఆశ్రమంలో వృద్దులకు, మానసిక వికలాంగులకు పండ్లు, దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం తమ కూతురి పుట్టినరోజు ఆశ్రమాల్లోనే జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి పున్నయ్య, ఖమ్మం వైద్యులు రామకృష్ణ, శ్రీనివాస్, బెల్లంకొండ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చైన్‌స్నాచర్‌లను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

*జనగామ టౌన్, జనవరి8 (ప్రభాతవార్త :*

చైన్‌స్నాచింగ్ చోరీలకు పాల్పడే ముఠాగా కొందరి వ్యక్తులను గుర్తించినట్లు జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు గుర్తించిన చైన్‌స్నాచింగ్ చోరీలకు పాల్పడే వ్యక్తుల ఫోటోలను విడుదల చేశారు. ఫోటోలోని వ్యక్తులు ఎక్కడైనా తారసపడితే తక్షణమే డయల్ 100కు కానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.




## పల్లపోతు శ్రీనివాస్‌కు దక్కిన గౌరవం

కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:



ఖమ్మం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వాసవీ క్లబ్ సమావేశంలో పల్లపోతు శ్రీనివాస్‌కు గౌరవం దక్కింది. వాసవీ క్లబ్ అంతర్జాతీయ కార్యక్రమాల సమన్వయకర్తగా నియమిస్తూ క్లబ్ గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు నియామక పత్రం అందించారు. తన సేవలను గుర్తించి మంచి గుర్తింపు ఇచ్చారని, మంచి హోదా దక్కినందుకు జిల్లాలోని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## మైనార్టీలు సీఎంఓవర్సీస్ పథకానికి ధరకాస్తులు చేసుకోండి

కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:



విదేశాల్లో ఉన్నత విద్యలనరు అభ్యసిస్తున్న మైనార్టీ విద్యార్థుల కోసం మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా సీఎం ఓవర్సీస్ పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తల్లిదండ్రుల ఆర్థిక ఆదాయం రూ.5 లక్షల లోపు కలిగి గత ఏడాది 2022 ఆగస్టు - డిసెంబర్‌లో అడ్మీషన్ పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్‌షిప్ పొందడానికి అర్హులని అన్నారు. అర్హత కలగిన విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



## అంగన్‌వాడీ చిన్నారులకు యూనీఫాం పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:

మండలంలోని గట్టుమళ్ల పంచాయతీ గంగమ్మకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విజయవాడ హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట్ అంగన్‌వాడీ కేంద్రంలోని 25 మంది చిన్నారులకు రెండు జతల యూనీఫాంను అందించారు. క్లాత్‌తో పాటు కుట్టుకూలీ డబ్బులను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్ జ్యోతి, మడకం సోని, చుక్కి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను సద్వినియోగం చేసుకోండి

లక్ష్మీదేవిపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:




మారుమూల ప్రాంతాల ప్రజలు, నిరుపేదలను చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూనియర్ సివిల్ జడ్జి రామారావులు అన్నారు. మండలంలోని ఎదురుగడ్డ పంచాయతీ లెప్రసీ కాలనీలో ఆదివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఉచిత న్యాయ సహాయం పొందడం ప్రతీ పేదవాని కనీస హక్కు అని, అన్యాయానికి గురైై ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు న్యాయవాదిని నియమించుకునేందుకు తమ ధరఖాస్తును ఇవ్వడం ద్వార న్యాయవాదిని నియమించడం జరుగుతుందని అన్నారు. చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, సీనియర్ న్యాయవాదులు పుల్లయ్య, గోదా రామచంద్రారెడ్డి, తోట మల్లేశ్వరరావు, మెండు రాజమల్లు, ఎండీ సాధిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాల విభాగం జిల్లా ఇంచార్జిగా చలువాది

పాల్వంచ, జనవరి 8 - ప్రభాతవార్త:



ఖమ్మం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వాసవీ క్లబ్ జిల్లా క్యాబినేట్ ప్రమాణ స్వీకారంలో సెల్ఫ్ ఎంప్లాయిస్‌మెంట్ లోన్స్ విభాగానికి జిల్లా ఇంచార్జిగా చలువాది ప్రకాష్‌ను నియమిస్తూ జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు నియామక పత్రాన్ని అందించారు. ఈ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం కింద ఉభయ జిల్లాల్లోని అవసరం ఉన్న వాసవీ క్లబ్ సభ్యులకు ఆర్యవైశ్య సభ్యులకు రూ.20 వేల వడ్డీలేని రుణాలు ఇస్తామని, అది ఒక సంవత్సరంలో తీర్చాలని, వాసవీ క్లబ్ వనిత, వాసవీ క్లబ్ ఎప్పుడూ కూడా సమాజ సేవకు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దారా మల్లికార్జున్, దారా నరసింహారావు, పెండ్యాల రోజలాలక్ష్మీ, తాటికొండ సురేష్, కొప్పరపు వీరబాబు, ఉప్పల వెంకటేశ్వర్లు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, వాసవీ క్లబ్ వనతి క్లబ్ బాధ్యులు జూలూరి మల్లేష్, జూలురి మణిలు పాల్గొన్నారు.


# రైల్వే స్టేషన్ ఆవరణలో జన భోజనాలు

కొత్తగూడెం టౌన్, జనవరి 8 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో కుల భోజనాలు వద్దు జన భోజనాలు ముద్దు అని ఏర్పాటు చేసిన సకల జనుల సహపంక్తి భోజన కార్యక్రమం రాజ్యాంగ హక్కుల రక్షణ వేదిక ఆధ్వర్యంలో మల్లెల రామనాథం అధ్యక్షతన జరిగింది. ఖమ్మం నగరానికి చెందిన ఆళ్లూరి వెంకటేశ్వరరావు, స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు కాకి భాస్కర్, ప్రముఖ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, సాధినేని వెంకటేశ్వరరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సహపంక్తి భోజనం కార్యక్రమంలో అబ్దుల్ బాసిత్, మండవ సుబ్బారావు, మొక్కల వెంకటయ్య, తాండ్ర వెంకటేశ్వర్లు, లగడపాటి రమేష్, గంటపనేని సతీస్, బాలు, జేమ్స్, ముసలయ్య, నబీ సాహెబ్, లాయర్ పురుషోత్తం, దేవదానం, కేటీపీఎస్ డీఈ కృష్ణయ్య, భిక్కులాల్, చలికంటి శ్రీనివాస్, జేబీ శౌరి, దస్తగిరి, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ రాత పరీక్ష



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 8 - ప్రభాతవార్త:

స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ రాత పరీక్షను ఆదివారం నిర్వహించారు. 11(టీ) బెటాలియన్ ఖమ్మం లెఫ్టినెంట్ కల్నల్ సమిత్ కర్కి, సుబేదార్ మేజర్ జితేందర్ వసిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహజంచారు. జిల్లాలోని ఆనందఖని హైస్కూల్, చుంచుపల్లి హైస్కూల్, సత్తుపల్లి సింగరేణి హైస్కూల్, కొత్తగూడెం, ఇల్లెందు సింగరేణి హైస్కూల్, రేగళ్లతండా ఆశ్రమ ఉన్నత పాఠశాల, కిన్నెరసాని పాఠశాల, డీఏవీ స్కూల్ విద్యార్థుల సుమారు 270 మంది విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. విద్యార్థులతో డ్రిల్ టెస్టుతో పాటు రాత పరీక్షను కూడా నిర్వహజంచారు. ఎన్‌సీసీ అధికారులు షకీల్, జితేందర్, నాగులు, వీరు నాయక్‌లు కేర్ టేకర్లుగా వ్యవహరించారు.

# ముంపు బాధితులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:* వరద బాధితులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద బూర్గంపాడు మండలానికి చెందిన వరద ముంపు బాధజతులు చేస్తున్న దీక్ష 128వ రోజు దీక్షకు బీఎస్పీ శ్రేణులు మద్దతు తెలిపారు. గత ఏడాది కురిసిన వర్షాలకు వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని, వారిని ఆదుకునేందుకు కేసీఆర్ స్వయంగా రూ.వెయ్యి కోట్లు ప్రకటించి మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలు దాటినా నేటికీ అతీగతి లేదని విమర్శించారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నరుంచి కందగట్ల సురేందర్, బీఎస్పీ నాయకులు సాయి, మాలోత్ వీరు, నాగుల రవికుమార్, బాపనపల్లి కల్యాణ్‌లు పాల్గొన్నారు.





## అయ్యప్ప దీక్షతో జన్మకు సార్ధకత

*కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:* అత్యంత కఠినమైన నియమ నిష్టలతో చేపట్టే అయ్యప్ప మాలధారణ దీక్షతో మానవ జన్మకు సార్ధకత చేకూరుతుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో పాత పాల్వంచకు చెందిన గురు స్వామి ముదిగొండ వెంకన్న ఆధ్వర్యంలో 11 మంది నవభారత్‌కు చెందిన భూసాని తేజ ఆధ్వర్యంలో ఐదుగురు శబరిమలై వెళ్తున్న సందర్భంగా జరిగిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, నవభారత్ ఆనంద్, వెంకటేశ్వర్లు, తురిమెల్ల సతీష్, జుజ్జూరి ప్రభాకర్, గుగులోత్ శ్రీను, పుష్పాల పుల్లయ్య, మంగలి శ్రీను పాల్గొన్నారు.



## భద్రయ్య దశదిన కర్మలో పాల్గొన్న కూరపాటి

*చుంచుపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్‌లోని స్వగృహంలో తలగంపులో భద్రయ్య దశదిన కార్యక్రమంలో కూరపాటి రవీందర్ మాలమహానాడు రాష్ట్ర సహాయ కార్యదర్శి పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తలగంపల శ్రీను, పృధ్వీ, కల్వకుంట్ల నాగేష్, గుడివాడ అప్పారావు, పాలపెట్టి రాము, జిల్లా రాజేష్, దామర్ల మహేష్ సుదాం, నాగరాజులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ జన్మదిన వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:* టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక నేత, కార్మిక రంగంలో ఉద్దండుడు, కార్మిక పక్షపాతి, సింగరేణి ఉద్యోగుల పక్షాన పోరాటాలు చేసి, ఉద్యోగులకు ఎన్నో డిమాండ్లను సాధించి పెట్టి ఉద్యోగులకు సంక్షేమానికి కృషి చేస్తూ 50 సంవత్సరాల పైబడి సింగరేణీయులకు ఆహర్నిశలు సేవలందిస్తున్న ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, గౌస్, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, గుండా రాయలింగు, సూరిబాబు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## సంక్రాంతి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరణ

*చుంచుపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:*



మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీన జరగబోయే ముగ్గుల పోటీల వాల్ పోస్టర్‌ను మాజీ ఎంపీటీసీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాశి వెంకన్న, దుర్గారాశి లక్ష్మీలు ఆవిష్కరించారు. మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యోరారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, బాబూక్యాంప్ సర్పంచ్ బాబురావు, పోలమురి శ్రీను, ఎన్‌కేనగర్ ఉప సర్పంచ్ యండ్రా మహేష్, అల్లకొండ కోటి, జోగా అమూల్, బాబ్జీ, లక్కా మౌళి, ముషు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ల్యాబ్ టెక్నీషియన్ల ఆత్మీయ సమ్మేళనం

*చుంచుపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:*



మండలంలోని కమ్మవారి కల్యాణ మంటపంలో రాష్ట్ర ల్యాబ్ టెక్నీషియన్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డాక్టర్ కుమారస్వామిలు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి 300లకు పైగా ఎల్‌టీలు హాజరయ్యారు. ఎల్‌టీలకు ప్రమోషన్, కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్స్, క్రమబద్ధీకరణ టీఎస్‌పీఎస్సీ



ల్యాబ్ టెక్నీషియనన్ల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన మెరిట్ లిస్టు విడుదల చేయాలని కోరారు. ఈకర్యాక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, లాలు లాల్, అహ్మద్, ప్రవీణ్‌కుమార్, గోపయ్య, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:* కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని, ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందన్నారు.




## తునికాకు బోనస్‌ను విడుదల చేయాలి

**-ఎస్‌బిఐతో పాటు ఇతర బ్యాంకుల్లో జమ చేయాలి**

**-కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తునికాకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (సీపీయం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పౌలూరిపేట గ్రామంలో ఆ సంఘ గ్రామ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. తునికాకు కార్మికులకు బోనస్‌ను చెల్లించేందుకు ప్రభుత్వం ఎస్‌బీఐ బ్యాంకుతో పాటు మిగతా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నవారిని పరిగణలోకి తీసుకోవాలని కొంతమంది ఫారెస్టు అధికారులు ఎస్‌బీఐ బ్యాంకు ఖాతా ఉన్న వారికే బోనస్‌లు పడతాయని తెలిపినట్లు ఆయన అన్నారు. వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న వారు ఆందోళన చెందుతున్నారని ఇట్టి విషయమై సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని మిగతా బ్యాంకు ఖాతాలు ఉన్నవారికి కూడా అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మడివి అర్జున్, ఉబ్బా రాజేష్, రాంబాబు, ముత్తయ్య, మడకం వీరభద్రం, సోందె సుబ్బారావు, సమ్మయ్య, శివ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రోటరీ క్లబ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్‌లోని టిఎస్ఆర్‌జేసి కాలేజి, రెసిడెన్షియల్ స్కూల్‌లో మాతృశ్రీ హాస్పిటల్ వారిచే ఉచిత ఈఎన్‌టి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 500ల మంది విద్యార్థులకు ఉచిత ఈఎన్‌టి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టిఎస్.భాస్కర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అని సూచించారు. రోటరీ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ టి.విజయ్‌కుమార్, కాలనుగుణ వచ్చే వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల్, శ్యామ్‌కిరణ్, స్కూల్ ప్రిన్సిపాల్, అనిత, మురలి, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, బసప్ రమేష్, కదర్ వలీ, బాషా, సాయిరామ్, రొట్రాక్టర్ వెల్సేస్, గాయత్రి, షబరిష్, భావని, ఇరబసప్ప శిరగుంపి, చైతన్య, మాతృశ్రీ హాస్పిటల్ డాస్పిటల్ డాక్టర్ అక్షత్, మధుకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కార్మికుల ఆకలి బాధలు పట్టవా

**-సమస్యలు పరిష్కరించకపోతే**

**ఆందోళన ఉధృతం చేస్తాం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:




డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు హీరోలాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు పట్టణ నాయకులు మర్లపాటి రేణుక, ఎన్.నాగరాజు మాట్లాడుతూ.. గత వారం రోజులుగా హాస్టల్ డైలీవేజ్ వర్కర్స్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ గిరిజన కార్మికుల ఆకలి బాధలు గిరిజన ఎమ్మెల్యేలకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి పట్టదా అని ప్రశ్నించారు. జూలై 8వ తేదీన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని, 22 నెలలుగా గిరిజన కార్మికులు జీతాలు లేక ఆకలితో అలమటిస్తుంటే గిరిజన సంక్షేమానికి కేంద్రమైన ఐటిడిఏ అధికారులు ఎందుకు పట్టించుకోడంలేదని ప్రశ్నించారు. అధికారులకు ఎమ్మెల్యేలు, ఎంపీలకు నెలనెల జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం గిరిజన కార్మికులకు మాత్రం మొండి చేయి చూపుతోందని విమర్శించారు. వేతనాలు చెల్లించేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు స్పష్టం చేసింది. కార్మికులుగా పనిచేసే మరణించిన వారి కుటుంబంలో ఒకరిని డైలీ వర్కర్‌గా తీసుకోవాలని, ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని, రెండు జతల యూనిఫాం బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాల్ పరిధి పేరుతో కొంతమంది రూ.6000 వేతనం కోత పెడుతున్నారని ఇది అన్యాయమని విమర్శించారు. గిరిజన సంక్షేమం గురించి గొప్పలు చెప్పే టీఆర్ఎస్ ప్రభుత్వం 22 నెలలుగా ఎందుకు వేతనాలు చెల్లించడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని గొప్పలు చెబుతూ కార్మికులను పస్తులు ఉంచుతున్నారని విమర్శించారు. వేతనాల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాములమ్మ, జోడే లక్ష్మి, శాంతమ్మ, శారద, సుభద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్టీ డిపార్టుమెంట్ సెక్రటరిగా తెల్లం నరేష్ నియామకం

**-హైద్రాబాద్‌లో నియామకపత్రం**

**అందుకున్న నరేష్**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్యచే సన్మానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీ డిపార్టుమెంట్ సెక్రటరిగా దుమ్ముగూడెం మండలానికి చెందిన తెల్లం నరేష్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానమైన మల్లికార్జున్‌ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, శివాజీరావ్‌మోగే ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ జగన్‌లాల్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే రాములునాయక్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లు రవి చేతులమీదుగా ఈ నియామక పత్రాన్ని హైద్రాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో నరేష్ అందుకున్నాడు. టీపీసీసీ ఎస్టీ డిపార్టుమెంట్ సెక్రటరిగా నియామక పత్రం అందుకున్న తెల్లం నరేష్‌ను భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదివారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తెల్లం నరేష్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దేశంల .. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు. తనకు ఈ పదవి దక్కేందుకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెల్లం నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాసరెడ్డి, ఉబ్బా వేణు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహభరితంగా సాగిన స్వరనీరాజన కార్యక్రమం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ దశమ వార్షికోత్సవం సందర్భంగా భద్రాద్రిలో 11 గంటల పాటు స్వర నీరాజనం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, లక్ష్మి దంపతులు, క్రాంతి విద్యాలయం చైర్మన్ సోమరౌతు శ్రీనివాస్, డా.పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కాలేజి చైర్మన్ వరలక్ష్మి సాయిరాం, డా.విజయరావు, అహోబిలమఠం అయ్యవారు కృష్ణచైతన్య, ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ అబ్జర్వర్ టి.వి.అశోక్‌కుమార్, ఆర్గనైజర్లు అనుమాండ్ల నాగరాజు, పోకల శ్రీనివాస్, వనపర్తి పద్మావతి, గాయనీ గాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాక బెంగుళూరు, మహారాష్ట్ర నుంచి గాయనీ గాయకులు వచ్చి కార్యక్రమంలో పాటలు పాడి అలరించారు. సుమారు 111 మంది గాయనీ, గాయకులు 11 గంటలపాటు నిర్విరామ సంగీత లహరి కార్యక్రమంలో పాటలు పాడి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్, మెమెంటో వచ్చిన అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ కవి మాల్యాశ్రీ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, డాక్టర్ విజయరావు, పరిమి సోమశేఖర్ విచ్చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి మంత్రి పువ్వాడ నివాళులు

**ప్రభుత్వం తరుపున**

**కుటుంబంలో ఒకరికి స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ లోన్**

**ఒక్కో కుటుంబానికి రూ. 25వేలు**

**తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించిన మంత్రి పువ్వాడ**



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త :*

విజయవాడ 65వ జాతీయ రహదారిపై కట్టంగూరు శివారులో ఎరసానిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం ఖిల్లాకు చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మృతులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదివారం ఖిల్లాలోని వారి ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదంలో మృతి చెందిన ఎండి ఇద్దాక్ (21) ఎస్‌కె సమీర్ (21), ఎస్‌కె యాసీన్ (18)కు తన నివాళులర్పించారు. చిన్న వయస్సులో ఆయా యువకులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. ఆయా కుటుంబాలను ఆదుకుంటామన్నారు. మృతులతా కడు పేదవారి కావడంతో వ్యక్తిగతంగా తక్షణ సహాయం క్రింద ఒక్కో కుటుంబానికి రూ. 25వేలు, మొత్తం 3కుటుంబాలకు రూ. 75వేలు ఆర్థిక సహాయంను ప్రకటించారు. ఆయా నగదును తన పీఎ సిహెచ్ రవికిరణ్ చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు అదజేశారు. వారి వెంట సుడా చైర్మన్ విజయ్‌కుమార్ వెంట కార్పొరేటర్ అలియా షౌకత్ అలీ, ఖమర్, తాజ్‌ఉద్దీన్, తౌసిన్, అక్మల్ అలీ, జిలానీ, కాపిల్, ఇసాక్, ఇజార్, జియా ఉద్దీన్, అప్సర్, వసీం, సలీం తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంగా కేసీఆర్ కప్ క్రీడలు

**-ఫ్రీడం రన్‌లో పాల్గొన్న మహిళలు**

**-ప్రతి క్రీడా పోటీని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ విప్ రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8:*

మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు.





ఇందులో భాగంగా ఆదివారం మహిళలతో ఫ్రీడం రన్ నిర్వహించారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు రన్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మండలం నుంచి క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి 2 కే రన్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం, బూర్గంపాడు జడ్పీటీసీలు సూదిరెడ్డి సులక్షణ, కామిరెడ్డి శ్రీలత, కరకగూడెం, మణుగూరు ఎంపీపీలు, కారం కృష్ణకుమారి, రేగా కాళిక, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి, ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, యువజన నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వంటల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ రేగా...**

మణుగూరు మండలంలోని జడ్పీ కో ఎడ్యూకేషన్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కేసీఆర్ కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఏర్పాటు చేస్తున్న వంటలు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు పరిశీలిం చారు. పిన పాక నియోజకవ ర్గంలోని ప్రతి మండలం నుండి క్రీడల్లో పాల్గొనే వారికి ప్రతి రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి పూట ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 13 క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.




# శ్రీచైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆరెస్టు చేయాలి**

**పీడీఎస్‌యు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ పీడీఎస్‌యు పీవైఎల్, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీలు**

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థిని చైతన్య ఆత్మహత్య యత్నానికి పాల్పడడాన్ని నిరసిస్తూ (పీడీఎస్‌యు, ఎఐఎస్ఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ఐ, పీడీడీయు, పీవైఎల్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు ఆందోలన చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్, ఎఐఎస్ఎఫ్ ఇటికల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ ప్రవీణన, పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, బీఎస్ఎఫ్ఐ రాజశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.... ఆంధ్ర కార్పొరేట్ శ్రీ చైతన్య విద్యా సంస్థలల్లాగే తెలంగాణలో కూడా అదే శ్రీచైతన్య పేరుతో కొనసాగుతూ విచ్చలవిడిగా ఫీజులను దండుకుంటూ, విద్యార్థులపై మానసికమైన హింసను పెడుతూ, వారి మరణాలకు కారణమౌతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థుల హక్కులను హరిస్తూ మనోవేదన గురిచేస్తూ వారిపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యాబోదన చేస్తున్నారు. దీని కారణగా ఇప్పటికీ అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆదివారం ఖమ్మం నగరంలో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో చైతన్య అనే నేలకొండపల్లికి చెందిన విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడడం తీవ్రమైన విచారకరం. ఈ ఘటనపై కాలేజీ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి. లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేసేంతవరకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఉపేందర్, క్రాంతి ఆర్కే జీవన్, ఏఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యువరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, తరుణ్, పీడీఎస్‌యు లక్ష్మణ్, సాయి, శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోళ్ళ లక్ష్మీనారాయణ, గొర్రెపాటి రమేష్, మోహన్‌రావు, షబ్బీర్, సుబాన్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్‌లు పాల్గొన్నారు.

# లోటస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం

*చింతకాని, ప్రభాతవార్త :*

మండల పరిధిలో కొదుమూరు గ్రామంలో లోటస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లోటస్ హస్పిటల్ న్యూరో ఫిజీషియాన్ జడల రణధీర్ ఈ ఉచిత వైద్య శిభిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్యశిభిరం ఏర్పాటు చేసినందుకు స్థానిక సర్పంచ్ నక్కనబోయిన సుజాత, రాఘవపురం సర్పంచ్ కొండపర్తి గోవిందరావు, ఎంపీటీసీ నారపోగు హేమ లోటస్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రవి ప్రకాష్, కాంగ్రెస్‌నాయకులు పెంట్యాల అప్పారావు, సింగారపు సత్యనారాయణ, దూసరి గోపాలరావు, ఆది, ఉపేందర్, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న కలెక్టర్

**తైలాభిషేకంలో పాల్గోన్న కలెక్టర్**

**మంగపేట జనవరి8, ప్రభాతవార్త**

మంగపేట మడంలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య కుటుంబ సమేతంగా వచ్చి దేవుడ్ని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారి కుటుంబ సభ్యులకు స్వాగతం పలికారు. ప్రతీ శని,ఆది, సోమవారాల్లో ఉదయం జరిగే లక్ష్మీనర్సింహా స్వామికి ప్రత్యేక పూజ తైలాభిషేకం లో ఆయన కుటుంబ సమేతంగా పాల్గోన్నారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులకు ఆలయ విశిష్టతను, ఆలయ చరిత్రను పూజారులు ప్రత్యేకంగా లేలిపారు. ఆయనకు ఆశీర్వచనం చేశారు. తీర్ధ ప్రసాధాల అనంతరం స్వామి వారు శేషవస్త్రాలను అందజేశారు. ఈసందర్భంగా పూజారులు గర్భగుడి క్రింద నుండి పారుతున్న నిత్యసెలయేరు, పవిత్ర జలం చింతామణి గురించి వివరించారు. ఈనీరు అసలు ఎక్కడి నుండి వస్తుందో అంతుపట్టని రస్యంగా తెలిపారు. అదే విధంగా ఈనీరు అన్ని మొక్కలను తాకుతూ ప్రవహించడంతో ఆనీరు ఎంతో పవర్ ఫుల్ అని తెలుపుతున్నారు. ఈనీరు త్రాగడం వల్ల దీర్ఘకాలిక రోగాలు కూడా నయమవుతాయని ఎన్ని రోజులు ఈనీళ్ళను నిల్వ



చేసుకున్నా స్వచ్ఛమైన నీరులాగా ఉంటాయని వారు కలెక్టర్‌కు తెలిపారు. ఆలయ వైభవాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో మంగపేట తహశీల్దార్ ఏంపెల్ళి శ్రీనివాసులు, ఆర్ఐ.కుమారస్వామి, మాజీ కమిటీ చైర్మెన్ నూతులకంటి ముకుంధం, ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచారి, ముక్కాముల రాజశేఖర్‌శర్మ, అర్చకులు పవన్‌కుమారా చార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో బిజెపి అధికారాన్ని కైవసం చేసుకోవడం ఖాయం

**– రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త**

రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారిన్ని కైవసం చేసుకోవడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో ద్వారకపేట రోడ్డులో గల ఎంఏఆర్ గార్డెన్స్‌లో బిజెపి నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం రాష్ట్ర పార్టీ నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ బూత్ స్థాయి సమ్మేళనంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వర్చువల్ విధానంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సరళ్ యాప్‌ను ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డిలు మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీల ప్రాముఖ్యతను





వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా సారథ్యంలో ఏ విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలో సవివరంగా వర్చువల్ విధానంలోనే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతి కుటుంబ పాలన అంతం చేయాలన్నదే బిజెపి లక్ష్యమని మిషన్ 90లో భాగంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టేందుకు ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో జాతీయ అద్యక్షులు జేపీ నడ్డా సారథ్యంలో నియోజకవర్గ బూత్ స్థాయి సమ్మేళనాలను నిర్వహించారు. ఈ సమ్మేళనం ద్వారా బూత్ కమిటీ అధ్యక్షుడు సభ్యులు రాజకీయ అవగాహనతో ప్రజలతో సంబంధాలను పెంచుకొని కష్టపడి పనిచేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికలల్లో తెలంగాణలో బిజెపి అధికారాన్ని కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్, నర్సంపేట నియోజకవర్గ పాలక్ శంకర్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, జిల్లా నాయకులు సంతోష్‌నాయక్, గటిక అజయ్, రేసు శ్రీనివాస్, చిలువేరు రజిని భారతి, నాయకులు చుక్క రమేష్, మాచర్ల దేవేందర్‌గౌడ్, కంబంపాటి ప్రతాప్ గుంటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణలో అభివృద్ధి

**జఫర్‌గడ్, జనవరి8 ప్రభాతవార్త :**



రాష్ట్రం ఏర్పడ్డాకే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయన అన్నారు. ఆదివారం జఫర్‌గడ్ నుంచి సురారం వరకు డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.1.34కోట్లతో నూతనంగా మంజూరైన బీటీ రోడ్డ నిర్మాణం పనులకు అదేవిధంగా తిమ్మంపేట గ్రామంలో మహిళా కమ్యునిటీహాల్ గౌడ కులస్తులకు కమ్యునిటిహాల్ శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 29రాష్ట్రాలలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతీ గ్రామానికి నర్సరీ, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్‌షెడ్, డంపింగ్‌యార్డు, క్రీడాప్రాంగణం వంటి మౌళికసదుపాయాలు కల్పించిన ఘనంగా సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఇవే కాక రైతును రాజును చేయడానికి రైతుబంధు అందించడం జరుగుతుందన్నారు. ప్రజాహిత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఒక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేయబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్‌గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు కడారి శంకర్, టీఆర్ఎస్‌పార్టీ సమన్వయ కర్త మహేందర్‌రెడ్డి ఎంపీటీసీలు, జ్యోతి, రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, సర్పంచ్‌లు సురేష్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉపాధి

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి8 ప్రభాతవార్త :**

క్రీడలతో యువతకు ఉపాధి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.జగదీశ్వర్ యాదవ్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కడియం ఫౌండేషన్ సౌజనయంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 12,13,14న నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో భాగంగా కబడ్డీ క్రీడామైదానాన్ని ఆదివారం జగదీశ్వర్ యాదవ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలింపిక్స్ కబడ్డీ క్రీడలలో 46దేశాలు పాల్గొంటాయని అన్నారు. అదేవిధంగా ఏడు ఏషియా కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. కబడ్డీ క్రీడలలో ఇపనపటికీ మనదేశం ప్రథమ స్థానంలో ఉన్నదన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్నా ప్రోకబడ్డీలో ఇతర దేశాల వారికి కూడా అవకాశం ఇవ్వడం జరుగుతుందని తద్వారా వారికి ఆర్థికంగా సహకారం అందుతుందన్నారు. . కొంతకాలంగా రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోగుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, స్వాగత యూత్‌సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్‌సెక్రటరీ నర్సింగం, రవికుమార్, చంద్రమోహన్‌గౌడ్, పొన్న రజిత, రాజేష్, అన్నెపు కుమార్, చింతకింది సుధాకర్, కూనరాజు పాల్గొన్నారు.

# శ్రీగురుకులంలో ముగిసిన స్వర్ణోత్సవాలు

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని మహేశ్వరం గ్రామం శ్రీ గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా 1987 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువులైన మోతె సమ్మిరెడ్డితో పాటు ప్రముఖ ప్రవచన కర్త శాగంటి నర్సింహరావుతో పాటు ఇతర ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి పుష్పాభిషేకం చేసి పాలపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చాగంటి నర్సింహరావు మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో తాను శ్రీ గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన కాలంలో ఎన్నో అలవాట్లను నేర్చుకోని ఆనాటి అలవాట్లనే నేడు అనుసరిస్తున్నానన్నారు. ప్రతి రోజు ఉదయాన్నే లేచి యోగా, వ్యాయామాలు చేయడం, ప్రవచనాలు చదవడం, తెల్లదుస్తువులను ధరించడం శ్రీ గురుకులంలో అలవడిందన్నారు. తాను ఆంధ్రప్రాంతం తాడెపెల్లి గూడెనికి చెందిన నివాసిని అని శ్రీగురు కులంలో పనిచేసిన కాలంలో తన మొదటి వేతనాన్ని తీసుకుపోయే తన తల్లికి ఇచ్చే క్రమంలో నిన్ను కన్నది నీనైనప్పటికి నీకు పాలిచ్చి పెంచిన నర్సమ్మ అనే ఆయమ్మకు ఈ ఆర్థిక సహాయం చేయమని చెప్పిందన్నారు. దీనిని బట్టి ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రపంచ దేశాలలో ఉన్నారని వారందరు వారికి ఆర్థిక సహాయం చేయాలనిపిస్తే శ్రీ గురుకుల అభివృద్ధి కోసం ఇక్కడ చదివి నిరుపేదలుగా ఉన్న కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ప్రతి మనిషి మూడు విషయాలను అలవర్చుకోవాలని అందులో ఒకటి ఎక్కడ తీసుకున్నది అక్కడే వదిలేయాలని, ఎక్కడ విన్నది అక్కడే వదిలయాలని ఇప్పటి పని ఇప్పుడే చేయాలని చెప్పారు. ప్రపంచ దేశాలలో భారతీయుల ప్రధాన్యత ఎంతో సంతరించుకున్నదని అన్నారు. ప్రతి విద్యార్థి



క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఉపాధ్యాయులను సన్మానించిన వారిలో పూర్వ విద్యార్థులు శింగిరికొండ మాధవశంకర్, బత్తుల శ్రీనివాస్, కే.హరిహర్‌రావు, ఎన్. వెంకటేశ్వరరావు, ఏ.రాజేందర్, ఏ.ప్రదీప్, టి.హృదయ్, డాక్టర్ అనిల్‌గుప్తా, డి.సురేష్, కే.రాంగోపాల్‌రెడ్డి, ఎ.శ్రీనివాస్, జె.విశ్వనాథ్, తాండ్ర శ్రీనివాస్, సిహెచ్ రాజశేఖర్, పి.రామచంద్రారెడ్డి, వీ.సురేష్, కే. హనుమంత రావు, కే.సత్యనారాయణ, ఎన్.రాజేందర్‌రెడ్డి, ఎస్.రాజారెడ్డి, వి.చంద్రశేఖర్, కంది.రవీందర్, లంబు సుగుణాకర్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సిఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం వసతి గృహ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, పీఎంహెచ్ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు 22 నెలలుగా, డైలీవేజ్ వర్కర్లకు 8నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు పెంచిన పీఆర్సీ వేతనాలను అమలు చేయడం లేదని, పీఎఫ్లో ఉన్న అవకతవకలను సరిచేయడం లేదని రూ.10లక్షల ఇన్సురెన్స్ కల్పించడం లేదన్నారు. సమస్యలపై పలుమార్లు ఉన్నతాధికారులకు, సంబందిత మంత్రికి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత ఎమ్మెల్యేలు తమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అందులో బాగంగానే తమ గోడును వెలిబుచ్చుకునేందుకు ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయం ఎదుట ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, పాయం ముత్తయ్య, అబ్దుల్ నభి, తాళ్లర్తి కృష్ణ, అంజమ్మ, సుబ్రమణ్యం, సమ్మక్క, సుగుణ, సుశీల, లక్ష్మి, రాజమ్మ, రమ, రజిత, రమని, జానకి, లక్ష్మణ్పాసీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవిఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్ప పడిపూజ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్దగల శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం ఎతో వైభవంగా జరిగింది. అయ్యప్ప మాలధారులు పూజారి వేదాంతం శ్రీనివాస్, వేదమూర్తి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యాక్రమాన్ని ఆలయంలో ఏర్పాటు చేశారు. ఆధ్యంతం వేదమంత్రోచ్చరణలు, ఆయప్పస్వామి వారి భజన పాటలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతనతో ఆహ్లాదభరితంగా మారింది. ఎంతో భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో 41 రోజులపాటు మాలధారణ చేసి అయ్యప్పస్వామి ఆశీస్సులకై



చేసే పూజలు ఎంతో గొప్పవని పూజారి అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులతో పాటు భక్తజనం పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజా



కార్యాక్రమంలో కోటి గురుస్వామి, రాందాస్ గురుస్వామి, సతీశ్గురుస్వామి, దత్తుగురుస్వామి, సదానందం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన అయిలయ్య





తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాధపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ ప్లాంటును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవనికి విచ్చేసిన బీర్ల ఐలయ్యను విద్యార్థులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మంచినీటిని అందిచాలనే ఉదేశ్యంతో వాటర్ప్లాంట్ ప్రారంభించమన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పాఠశాలల్లో కలుషిత భోజనం, కలుషిత వాటర్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, మిషన్ భగీరథ వాటర్, గ్రామ పంచాయతీ వాటర్ రెండు కలిసి గ్రామాల్లో వాటర్ అందిచటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మాధపూర్ గ్రామంలో రెండు వాటర్ ప్లాంట్ ప్రారంభిచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి గుడిపాటి మధుసూదన్రెడ్డి, ఎంపిటీసీలు కానుగంటి శ్రీనివాస్యాదవ్, మోహబాబు, గడ్డమీది నిఖిల్ గౌడ్, సోముల వెంకటేశం, ఇంద్రపాలకృష్ణ వార్డు సభ్యుడు ఆకుల సతీష్, రాజేష్, పనగట్ట బాలయ్య, లోకుల మహేష్, పాముల శ్రీకాంత్, ప్రవీణ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ సంఘర్షణ యాత్రకు బయలుదేరిన ఆటోలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరికి 12 ఆటోలతో రవాణా రంగ సంఘర్షణ యాత్రకు ఆదివారం బయలుదేరాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు మాట్లాడుతూ.. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆడ్డ స్థలాలను ఏర్పాటు చేయాలని, పెంచిన ఫైన్ను తగ్గించాలని, మోటర్ వాహన చట్ట 2019ని సవరించాలని కేరళ రాష్ట్ర ప్రజలను కాపాడడం



కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం సవారి అనే యాప్ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తుందని, ఇలాంటి యాప్ను మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టి కార్మికులను ప్రయాణికులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బోయిని సత్తయ్య, ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన బలరాం, ట్రాన్స్పోర్ట్ రంగం నాయకులు కట్కూరి వెంకటేశం, గుండెబోయిన రాజు, దొమ్మేటి వెంకన్న, సోమన్న, గణేష్, గుండెబోయిన కరుణాకర్, రమేష్, కాసరబోయిన శివకృషన, రుక్నాదం, ఎండి చాంద్పాషా, ఎల్లేష్, రవి, దశరథ, పోచయ్య, జ్వాల నాయక్ పాల్గొన్నారు.




## హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు నియోజకవర్గ యువతి యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలనే సదుద్దేశ్యంతో ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో టాస్క్, కలర్ స్కై టెక్నాలజీస్ సహకారంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 10గంటలకు ఇల్లెందు ప్రజాభవనం నందు హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హరిప్రియ ఫౌండేషన్ ఛైర్మన్ హరిసింగ్ నాయక్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి ఆపై ఉన్నత చదువులు చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం లక్ష్యంగా జామ్ బేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు సంబందించిన మరిన్ని వివరాలకై సెల్: 9701051643 నంబరును సంప్రదించాలన్నారు.

## పాసీ సమాజ్ ఇల్లెందు కమిటీ ఎన్నిక



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ స్టేట్ పాసీ సమాజ్ ఇల్లెందు మహిళా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలిగా సుచిత్రపాసీ, ఉపాధ్యక్షురాలిగా శకుంతల పాసీ, కార్యదర్శలుగా కోమల్ పాసి, యశోద, శకుంతల శ్రావణి, ధనావతి, నాగమణి, రామక్కుమారి, శ్రావణి, అనిత పాసీ, పద్మావతిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధేశ్యామ్పాసీ, బాబుద్దీన్ పాసీ, శివపాసీ, ఈశ్వర్లాల్ పాసీ, సంతుపాసి, చరణ్పాసీ, రాంలాల్ పాసీ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాసీ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పాసీ కులస్తులకు ప్రభుత్వం ఆర్థికంగా రుణాలను అందజేయాలని అన్నారు.

## కాంగ్రెస్ క్యాలెండర్ను ఆవిష్కరించిన భట్టి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



నియోజకవర్గ నాయకులు డా.గుగులోత్ రవి రూపొందించిన క్యాలెండర్ను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, పొదెం వీరయ్య ఆవిష్కరించారు. ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్కున్న బలాన్ని నాయకులు రానున్న ఎన్నికల్లో మరో సారి నిరూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీని కేవలం నాయకులు మాత్రమే వీడారని ప్రజలు, కార్యకర్తలు బలంగా ఉన్న విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి కాంగ్రెస్ను తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ కృష్ణ, సినియర్ నాయకులు జీవి.భద్రం, బీఎన్ గోపాల్, బానాల శ్రీనివాస్రావు, తిరుమల్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణలో అభివృద్ధి: ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్‌గడ్, జనవరి8 (ప్రభాతవార్త) :** రాష్ట్రం ఏర్పడ్డాకే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయన అన్నారు. ఆదివారం జఫర్‌గడ్ నుంచి సురారం వరకు డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.1.34కోట్లతో నూతనంగా మంజూరైన బీటీ రోడ్డ నిర్మాణం పనులకు అదేవిధంగా తిమ్మంపేట గ్రామంలో మహిళా కమ్యూనిటీహాల్ గౌడ కులస్తులకు కమ్యూనిటిహాల్ శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 29రాష్ట్రాలలో ఎక్కడాలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతీ గ్రామానికి నర్సరీ, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్‌షెడ్, డంపింగ్‌యార్డ్, క్రీడాప్రాంగణం వంటి మౌళికసదుపాయాలు కల్పించిన ఘనంగా సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఇవే కాక రైతును రాజును చేయడానికి రైతుబంధు అందించడం జరుగుతుందన్నారు. ప్రజాహిత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1స్థానంలో నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఒక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేయబడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్‌గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు కడారి శంకర్, టీఆర్ఎస్‌పార్టీ సమన్వయ కర్త మహేందర్‌రెడ్డి ఎంపీటీసీలు, జ్యోతి, రజిత, యాకయ్య, ఇల్లందల స్రవంతి, మొగిలి, సర్పంచ్‌లు సురేష్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

# అపూర్వం.. ఆత్మీయం.. పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**బచ్చన్నపేట, జనవరి8 (ప్రభాతవార్త) :** మండలంలోని లిమా గార్డెన్‌లో పోచన్నపేట జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో 1990-91పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. అదేవిధంగా బచ్చన్నపేట మండలకేంద్రం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 1990-91పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కొన్ని ఏళ్ల తదుపరి అందరు ఒకవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభివందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరికొకరు కొంతమేరకు సహాయపడాలని, తోచినంత తోడ్పాటును అందించుకోవాలని అనుకున్నారు. అందరు ఒకవేదికపై కలిసి చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలతో కలిసి సామూహికంగా కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు ఆంజనేయులు, గయాజుద్దీన్, పూర్వ విద్యార్థులు కార్యనిర్వాహకులు పురుమ జోగిరెడ్డి, ఆంజనేయులు, గట్టు మల్లేశం, శ్రీధర్, కిష్టయ్య, టీపికె.శ్రీలత, వనజ సుజాత, సంధ్యారాణి, సహార సుల్తానా, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, రమేష్, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**రఘునాథపల్లి, జనవరి8 (ప్రభాతవార్త) :** మండలంలోని ఖిలాషాపురం జడ్పీ హైస్కూల్‌లో రెండు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యనభ్యసించిన 2001-02 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈసందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన రాందాస్ శారదా చంద్రమోహన్, కొరయ్య దివాకర్ పరమహాత్మ హిమావతి నాగుర్ల నర్సయ్యలను వారు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం వారి మనోభావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కుసుంబాయి తండా సర్పంచ్ ధరావత్ రమేష్‌నాయక్, పాగల శివసాయి ప్రసాద్ ఏలేటి రంజిత్‌రెడ్డి, సాయిశివప్రసాద్, రాజు, ధనుంజయ్, అశోక్, మధు, వాసవి, శ్రావణి, హేమలత, అనిత, రంజిత, భాగ్యలక్ష్మీ, కల్పన, సబిత, రాధిక, వాణిశ్రీ, మీసాల వీరన్న, నల్ల తిరుపతి, కరుణాకర్, శివరాత్రి రాజు, ముప్పిడిరాజు, పెంతల రాజు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉపాధి..



**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి8 (ప్రభాతవార్త) :** క్రీడలతో యువతకు ఉపాధి కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.జగదీశ్వర్ యాదవ్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కడియం ఫౌండేషన్ సౌజన్యంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 12,13,14న నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో భాగంగా కబడ్డీ క్రీడామైదానాన్ని ఆదివారం జగదీశ్వర్ యాదవ్ పరిశీలించారు. ఒలింపిక్స్ కబడ్డీ క్రీడలలో 46దేశాలు పాల్గొంటాయని అన్నారు. అదేవిధంగా ఏడు ఏషియా కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. కబడ్డీ క్రీడలలో ఇపనటికే మనదేశం ప్రథమ స్థానంలో ఉన్నదన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్నా ప్రోకబడ్డీలో ఇతర దేశాల వారికి కూడా అవకాశం ఇవ్వడం జరుగుతుందని తద్వారా వారికి ఆర్థికంగా సహకారం అందుతుందన్నారు. ఇప్పటివరకు 33జిల్లాలో కబడ్డీ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కబడ్డీ క్రీడలతో యువత అంతర్జాతీయంగా రాణించడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలతోపాటు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు. క్రీడలవల్లయువత సన్మార్గంలో నడుస్తుందని తెలిపారు. ఛాగల్లు గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న కడియం ఫౌండేషన్ వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతకాలంగా రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్న కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు స్థానిక సర్పంచ్ పోగుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, స్వాగత యూత్‌సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్‌సెక్రటరీ నర్సింగం, రవికుమార్, చంద్రమోహన్‌గౌడ్, పొన్న రజిత, రాజేష్, అన్నెపు కుమార్, చింతకింది సుధాకర్, కూనరాజు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి8 (ప్రభాతవార్త) :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామానికిచెందిన కన్నగట్టయ్య అనే గీతకార్మికుడు రోజువారి గీతవృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం కల్లుగీయడానికి తాటి వనానికి వెళ్లాడు. తాడిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకుజారి తాటిచెట్టుపైనుంచి కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. అది గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం బాధితుడిని 108ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు.




## వేణుగోపాల స్వామి ఆలయంలో దీపోత్సవం



**దమ్మపేట, జనవరి 8 (ప్రభాతవార్త):** మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. పురోహితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. కాగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తులసి మొక్క, గాజులు పంపిణీ చేశారు. దీపం వెలిగించి స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అనంతారం మాజీ సర్పంచ్ చిన్నకామయ్య మృతి



**అశ్వారావుపేట రూరల్, జనవరి 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పాయం చిన్నకామయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించారు. అనారోగ్య కారణాల వలన ఇటీవల ఆయన గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. కాగా చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి మరణించడం జరిగింది. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ప్రజల కష్టాలను దోచుకుంటున్న కేంద్రం:కూనంనేని

**అశ్వారావుపేట టౌన్, జనవరి 8 (ప్రభాతవార్త):** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల కష్టాలను దోచుకుంటుందని భారత కమ్యునిష్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో సిపిఐ పార్టీ నియోజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ అధికారం ఉనా న్న లేకపోయినా నిరంతరం ప్రజల కోసం, ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుంటుందని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో అన్ని సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్పొరేట్‌కు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. సిపిఐ నిరంతరం ప్రజా గొంతుకై ప్రజా సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా, సయ్యద్ సలీమ్, జి రామకృష్ణ, రఫీ పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

**పాలకుర్తి, జనవరి8 (ప్రభాతవార్త) :** ఆటోడ్రైవర్‌లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ అన్నారు. ఆదివారం ఆటోడ్రైవర్‌లకు అవగాహన కల్పించారు.ఆటో నడిపే వ్యక్తులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆటోకి వ్యాలిడ్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ ఫిట్నెస్, ఇతర సర్టిఫికెట్లు కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఆటో నడిపే వ్యక్తులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని ఆటోనడిపే వ్యక్తులు ఆటోలో ప్రయాణించే వ్యక్తులతో మెలగాలి వారితో మంచి భాషలో గౌరవ ప్రదంగా మాట్లాడాలని, ఆటోడ్రైవర్లు ఎవరికి వారుగా వారికి కేటాయించబడిన అడ్డా ప్రదేశంలో మాత్రమే ఉండి క్రమశిక్షణతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఆటోలను రోడ్డుపక్కన నిలుపుకోవా లన్నారు. ఆటోలకు ఐరన్‌పట్టీని భిగింపుకోవాలని, ఆటోలో మ్యూజిక్ సిస్టమ్, లౌడ్‌స్పీకర్లు టేప్‌రికార్డర్లు వంటివి వినియోగించరాదని తెలిపారు.

# పదికి సన్నద్ధం

## -నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ
## -ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు
## -చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ

**వైరారూరల్, జనవరి08,ప్రభాతవార్త:**

వైరా మండలంలో 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి వార్షిక ఫలితాలు మెరుగుపరిచేందుకు వైరా మండల విద్యాశాఖ కృషి చేస్తుంది. 100% ఉత్తీర్ణత లక్ష్యంగా దాదాపు 40 రోజులు పాటు ప్రత్యేక ప్రణాళికతో రూపొందించి కృషి చేస్తుంది. జనవరి3వ తేదీ నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్జెక్టులు వారీగా నైపుణ్యం పెంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే లక్ష్యంతో ముందుకెళుతున్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక మార్కులు సాధించేలా తరగతులు బోధిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో వైరా మండలం 90% ఉత్తీర్ణత సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో జనవరి3 నుండి ఉదయం 8.30 గంటల నుండి 9.30గంటల వరకు , సాయంత్రం 5గంటల నుండి 6గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రోజుకో సబ్జెక్టులో ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో 100% మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులకు ప్రత్యేక ప్రాజెక్ట్ వర్క్ రోజువారి టెస్ట్‌లు స్లిప్ టెస్ట్‌లు ఫిబ్రవరి1 నుండి ఫస్ట్ ఫేస్ ప్రీ ఫైనల్ మార్చి సెకండ్ ఫేస్ ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. వైరా ప్రభుత్వ పాఠశాలలో మండలంలో మొత్తం 257 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. 146 విద్యార్థులు, 111 విద్యార్థినిలు రెసిడెన్షియల్ స్కూల్ 359 మంది విద్యార్థులు ఏప్రిల్‌లో జరగబోయే వార్షిక పరీక్షలు వ్రాయబోతున్నారు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతూ సక్సెస్ సాధించేలా మండలంలోని ఉపాధ్యాయులు హెడ్ మాస్టర్లు సన్నద్ధం చేస్తున్నారు.

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి: కొత్తపల్లి వెంకటేశ్వర్లు-మండల విద్యాశాఖ అధికారి**

రాష్ట్ర విద్యాశాఖ జనవరి3 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఉదయం సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. నూరు శాతం ఫలితాలను సాధించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. పకడ్బందీగా తరగతులు నిర్వహిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సబ్జెక్టు వారీగా అనుమానాలు నివృత్తి చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. సిలబస్ ప్రకారం బోధన చేపట్టి ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేస్తున్నాం.




## ఉపాధ్యాయునికి జిల్లాస్థాయిలో సన్మానం



**వైరా, జనవరి08,ప్రభాతవార్త:**

వైరా బాలికోన్నత పాఠశాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయుని కె.సరస్వతిని జిల్లాస్థాయిలో సన్మానించారు. ఆధునిక విద్యకు, ప్రధధానంగా మహిళా విద్యకు ప్రాణం పోసి నేడు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కారణమైన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుర్గాభవాని, జిల్లా నాయకులు నాగమల్లేశవ్వరరావు, నాగేశ్వరరావు, మండల నాయకఉలు బి.శ్రీనివాసరెడ్డి, డి.రామకృష్ణ, సర్పంచ్‌బాబు, చైతన్య భారతి పాల్గొన్నారు.

# అరణ్యరోదనగా మారిన అడవి బిడ్డల వెతలు

## -పట్టించుకోని అధికారులు..
## -పాలకులు మారుతున్నా..పరిష్కారానికి నోచుకోని సమస్యలు

**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 8**

ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నా అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతాలలో డబుల్ ఇళ్ల నిర్మాణం ప్రధాన సమస్యగా మారింది. అటవీ అధికారులు అనుమతిలివ్వరు.. ఎండ, చలి, వర్షాలకు గురై పలు కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు హామీలతో సరిపుచ్చుతున్నారే కానీ ఆచరణలో మాత్రం అడుగులు ముందుకు వేయలేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నేడు గ్రామ సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఏడు నెలల క్రితం రేలకాయలపల్లి గ్రామంలో ఏకలవ్య పాఠశాల శంకుస్థాపనకు హాజరైన మంత్రులకు రంగురాళ్లబోడు బాధితులు తమ గోడు విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనంగానీ, హామి గానీ ఇవ్వకపోవడంతో నిరాశతో బాధితులు వెనుదిరిగారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..ఎన్నో సంవత్సరాలుగా ఏజెనీ ్స మారుమూల ప్రాంతంలో పూరిగుడెసలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న గిరిజన కుటుంబాలు సంవత్సరాల తరబడి ఎండకు ఎండి వర్షాలకు తడిసి పక్కా ఇల్లు నిర్మించుకోవాలంటే అనుమతులు లేకపోవడంతో రేకులు ఏర్పాటుచేసుకుని జీవనం కొనసాగిస్తున్నా అధికారులెవ్వరూ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. సింగరేణి మండలంలో చిట్టచివరి గ్రామంగా గేటురేలకాయలపల్లి పంచాయతీ రంగురాళ్లబోడు గ్రామం దుస్థితి. ఉమ్మడి రేలకాయలపల్లి పంచాయతీలో గల ఈ గ్రామం నేడు గేటురేలకాలయపల్లి పంచాయతీ పరిధిలోనికి వచి ్చంది. 55 గిరిజన కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. ఒకపుడు ఈ గ్రామానికి వెళ్లాలంటే రహదారి సౌకర్యంలేక రెండు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఎట్టకేలకు ఇటీవలే రహదారి మార్గానికి ఎన్నో కష్టనష్టాలు ఒనర్చి బిటి రహదారి ఏర్పాటుచేసారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయని చందంగా గిరిజనులకు ఇళ్లు మంజూరి అయినా అటవీ అధికారులు మాత్రం అనుమతులు ఇవ్వకపోవడం ఆ కుటుంబాలకు శాపంగా మారింది. ఇటీవల ఈ గ్రామానికి విచ్చేసిన ఎంపిడివో చంద్రశేఖర్‌కు గ్రామస్తులు తమకు డబుల్ బెడ్ ఇళ్లు కావాలని మొరపెట్టుకున్నారు ఈ విషయాన్ని అధికారులకు తెలుపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వారు పోడుసాగు చేసుకుని ఆర్ఓఆర్ పటా ్టల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని గిరిజన కుటుంబాలు తమ గోడును విన్నవించుకుంటున్నారు. ఈ గ్రామానికి సంబంధించి వైద్య సౌకర్యం ఏర్పాటుచేయాలని ఎంపిడివోను కోరగా సబ్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. కనీసం గిరిజన కుటుంబాలు నివాసయోగ్యానికి అనుగుణంగా జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలి ్సన అవసరం ఎంతైనా ఉంది.

## కారేపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 8**

కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమే ్మళనం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావుతో పాటు పలువురు ఆ సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు బోధించిన ఉపాధ్యాయులు పలువురు మాట్లాడుతూ పూర ్వ విద్యార్థులు సమాజానికి ఎంతో కొంత సహాయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాటి ఉపాధ్యాయులు సామినేని జగన్మోహనరావు, శంకరయ్య, సత్యనారాయణ, సత్యప్రసాద్, పారుపల్లి సురేష్, నరసింహాచారి, రామకిష్టాచారి, వై వి రమణలను సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కూరపాటి సరిత, బూక్యా శేఖర్, మండెపూడి శ్రీను, పాల రమేష్, ఆదెర్ల ఉపేందర్ , భగవాన్, మహబూబ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 8**

గాదెపాడుకు చెందిన మేకల రవి (42) వైద్య చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం 2వ తేదీన ఇంట్లో పురుగుమందు తాగాడు. ఖమ్మంలో ఒక ప్రవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ మృతి చెందగా సోదరుడు నాగేశ్వరరావు కారేపల్లి పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసాడు. దీనికి సంబందించి ఏ ఎస్ ఐ నాగరాజకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జెడ్పీ చైర్‌ఫర్సన్‌ను కించపరచడం సరైంది కాదు..

**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**

అధికారులు ప్రోటకాల్ పాటించకుండా దళిత మహిళా జెడ్పీ చైర్‌ఫర్సన్‌ను కించపర్చడం సరైంది ఆకదని మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు చకినాల ప్రశాంత్ ఆదివారం తీవ్రంగా ఖండించారు. జెడ్పీచైర్‌ఫర్సన్ పట్ల జిల్లాలో అధికారులు వివక్ష చూపుతూ ప్రోటకాల్ పాటించడం లేదని, బహుజనులు అధికంగా ఉనప్పటికీ చైర్మన్‌ను కించపర్చడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఇలాగే కొనసాగితే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని మాలమహానాడు యూత్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు.

## మండల అధ్యక్షునిగా వెంకట్రాజం ఎన్నిక



**మహముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండల నాయకపోడ్ ఆదివాసీ సేవా సంఘం మండల కమిటీ ఎన్నికను ఆదివారం జిల్లా నాయకపోడ్ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా రాంనేని వెంకట్రాజం, ఉపాధ్యక్షునిగా గందె లస్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇనుముల మల్లేష్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా బెల్లంకొండ బొందయ్య, కోశాధికారిగా ఓల్లాల సారయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, కోశాధికారి తోట రాకేష్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, డివిజన్ అధ్యక్షుడు గాదె రవీందర్, ప్రధాన కార్యదర్శి బోధ రాజు, ప్రచార కార్యదర్శి బైరి కొంరయ్య, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనేని సురేందర్, గొరిగే కిరణ్, పాల్గొన్నారు.

## కోనంపేటలో కార్డెన్ సర్చ్



**మహముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త**

మండలంలోని కోనంపేటలో సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో కలిసి కోనంపేటలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ మహముత్తారం ఎస్ఐ జె.రమేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోనంపేటలో గ్రామంలో విస్రృత తనిఖీలను నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ..మావోలకు సహకరించవద్దని, ఎవరైనా అనుమానితులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. అలాగే ఇదే సమయంలో పేకాట, కోడిపందేలు, అసాంఘీక కార్యకలాపాలు నిరక్వహించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వారితో పాటు సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.




# పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మీ 'వరం'

### చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జనవరి 08,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నటువంటి పలు పథకాలు దేశ వ్యాప్తంగా నిలిచాయని వీటిలో భాగంగా కళ్యాణ లక్ష్మీ పథకం పేదింటి ఆడ పిల్లలకు వరంలా మారిందనిఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకంలో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఇట్టి చెక్కులతో పేదింటి పెళ్లి కూతుళ్లకు



చీరలు బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వాలు చేయని, చేపట్టని సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. నాటి ప్రభుత్వాలు ఎన్నడూ పేదింటి వారి ఆడ బిడ్డలకు అండగా నిలవలేదనివారిని కూడా ఆదుకోవాలని సీఎం కేసీఆర్ మదిలో మిగిలిన గొప్ప ఆలోచన కళ్యాణలక్ష్మీ ,షాదీ ముబారక్ పథకం అని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, గంగారం సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్ పాషా, వీరపనేని రాధిక బాబి, అద్దంకి అనీల్,బీఆర్ఎస్ నాయకులు కాలినేని వెంకటేశ్వరరావు, పాలకుర్తి రాజు, ఆర్ఐ జాన్ మియా తదితరులు పాల్గొన్నారు.

## మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ చైర్మన్‌కు దక్కిన అరుదైన గౌరవం



**తల్లాడ, జనవరి 8, (ప్రభాతవార్త)** పుడమి సాహితీ వేదికగా తెలంగాణ 4వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కారాలు (2023) నల్గొండ జిల్లా చిట్యాల, శివనేనిగూడెం రాజా రాజేశ్వరి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. సేవా పురస్కారాల్లో భాగంగా తల్లాడ ప్రాంతానికి చెందిన మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి చైర్మన్ ఎన్‌జీఓ ఇస్నేపల్లి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రం, మెమెంటో శాలువా సత్కార గుర్తింపు అందజేశారు. చిలుముల బాల్‌రెడ్డి జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తుమ్మల కల్పనరెడ్డి, ప్రధాన కార్యదర్శి యండి. రహీమ్‌పాషా, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసశర్మ, గిడుగు వెంకట నాగేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు వెంకటరామ్ మూర్తి, ఏనుగు శివరామ ప్రసాద్, శ్రీ ముణ్ణిల్లి శివ శంకరాచారి, సామాజిక కార్యకర్తలు తదితరులు అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు.

# చిలుకుర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జనవరి 08, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో పీఏసీఎస్ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి సోదరుడు మాధవరావు సతీమణి పుష్పావతి ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి చిలుకుర్తి పుష్పవతి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె పట్ల ప్రగాఢ సానుభూతిని ఆ కుటుంబానికి తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంట జెడ్పిటీసీ కూసంపూడి రామారావు, ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, మోరంపూడి శ్రీనివాసరావు, మన్నెని శ్రీనివాసరావు, కొప్పుల అప్పారావు, కొటారి కృష్ణమూర్తి, చిలుకుర్తి సత్యనారాయణ, దేవరపల్లి ప్రసాద్, నక్కంటి రాంబాబు, దేవయ్య, జుంజునూరు మల్లయ్య,



తదితరులున్నారు.

**పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే :** సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలు గ్రామాలలో శుభ, అశుభ కార్యక్రమాలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పారు. సత్తుపల్లి మండల పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన మారోజు మహేష్, మంజు భార్గవి దంపతుల నూతన గృహ ప్రవేశం మరియు పంచల వేడుకల కార్యక్రమంలో, అలాగే సిద్దారం గ్రామానికి చెందిన ఎం. సూర్యనారాయణ, పి. సోమశేఖర్‌లు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండటంతో వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.

అదే విధంగా వేంసూరు మండలంలోని భీమవరం గ్రామ సర్పంచ్ గరగంటి మౌనిక, రాంబాబు దంపతుల కుమారులు దోణి, పవణ్‌ల పంచల వేడుకల కార్యక్రమంలో పాల్గొని ఎ మ్మెల్యే చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, వేంసూరు మండల పార్టీ అ ధ్యక్షులు పాల వెంకటరెడ్డి, జెడ్పిటీసీ మారోజు సుమలత సురేష్, కౌన్సిలర్‌లు చాంద్‌పాషా, దేవరపల్లి ప్రవీణ్, నడ్డి జమలమ్మ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, జనవరి 8, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని నారాయణపురం గ్రామంకు చెందిన శీలం శ్రీనివాసరెడ్డి, పద్మావతి దంపతుల కుమారుడు రవీంద్రరెడ్డి-స్వాతి, రాజశేఖర్‌రెడ్డి-అనూష దంపతుల చిన్నారులు అభిరామ్‌రెడ్డి, సౌమిత్‌రెడ్డిల పుట్టిన రోజు వేడుక కార్యక్రమానికి ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ దూపాటి భద్రరాజు, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతిరావు, మండల నాయకులు తూము వీరకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు సంతాపసభను జయప్రదం చేయండి

**తల్లాడ, జనవరి 8, (ప్రభాతవార్త)** మండల పరిధిలోని పినపాక గ్రామంలో అరుణోదయ సంస్కృతీ సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు అరుణోదయ సుబ్బారావు సంతాపసభ ఈ నెల 11వ తేదీన తిరుమలాయపాలెం మండలం తట్టెలపాడు స్వంత గ్రామంలో ఉదయం గం. 10.00లకు సంతాప సభను జయప్రదం చేయాలని ఆదివారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తల్లాడ మండల కార్యదర్శి ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ అరుణోదయ సుబ్బారావు అన్న ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి చిన్న నాటి నుండి అరుణోదయ సంస్కృతీ సమైక్య ఆటపాటలకు ఆకర్షితులై సంఘంలో సభ్యత్వం తీసుకొని గ్రామస్థాయి నుడి రాష్ట్ర స్థాయి వరకు ఆటపాటలతో ఎన్నో గ్రామాలు కాలినడకన తిరిగి ప్రదర్శనలు ఇచ్చారన్నారు. సారా వ్యతిరేక ఉద్యమంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమాలను, నల్ల చట్టాలపై ఢిల్లీలో జరిగిన సంవత్సరం రైతాంగ ఉద్యమంలో కరోనాని కూడా లెక్కచేయకుండా తన కళారూపాలతో రైతాంగ ఉద్యమాలను ముందుకు నడిపించారని తన 40 సంవత్సరాల ఉద్యమ



జీవితంలో ఎన్నో ఆటు పోట్లు నిర్బంధాలను, పోలీస్ లాఠీఛార్జీలను ఎదిరించి, అదరకుండా, బెదరకుండా ప్రలోభాలకు లొంగకుండా సమ సమాజమే ధ్యేయంగా దోపిడి లేని రాజ్యం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారని, ఆయన ఆశయ సాధన కోసం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొదిన్న శ్రీను, నరేంద్ర, శివ, ఖాదర్ అలి తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీలో మొక్కలు నాటిన టీబీజీకెఎస్

**సత్తుపల్లి, జనవరి 08, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జేవీఆర్ ఓసీలో ఫిట్ సెక్రటరీ జేఎస్ఆర్‌మూర్తి ఆధ్వర్యంలో కార్యకర్తలు, ఉద్యోగులు తెలంగాణ బొగ్గుగని కార్మిక



సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట రామారావు జన్మదినం సందర్భంగా ఆదివారం మొక్కలు నాటారు. అంతకు ముందు కేక్ కట్ చేసి టీఎస్ బొగ్గుగని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట రామారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు క్లబ్ సంయుక్త కార్యదర్శి గణపనేని శ్రీనివాసరావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, ఉపేంద్రచారి, పాల్గొన్నారు.

## 8 మధ్యాహ్న భోజనం వంట ధరలు పెంపు పట్ల హర్షం

**కల్లూరు, జనవరి 8, (ప్రభాతవార్త)** ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట సరుకులు, వంట వంట ధరను సవరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల



మధ్యాహ్న భోజన కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్మిక ఏఐటీయూసి సంఘ పోరాట ఫలితమే అని కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నీలాద్రిలో మొక్క నాటిన సత్తుపల్లి ఎంవిఐ

**పెనుబల్లి, జనవరి 8, (ప్రభాతవార్త)**



చెట్ల ప్రేమికుడు, సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వెంకట పుల్లయ్య ఆదివారం పర్యావరణ పరిరక్షణ దీక్షలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని నీలాద్రిలో కదంబరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నీలాద్రి ఈఓ వెంకట రమణ, శ్రీధర్, నీలాద్రి డైరెక్టర్ వంగా సురేష్, పండు, సభ్యులు పాల్గొన్నారు.

# నెలనెలా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి





***నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:*** నెలనెలా వైద్య శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఎండి సి.భారవి వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నెలనెలా వైద్య శిభిరంను ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వాహకులు ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ సి.భావరవి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో అనేక విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఆయన అన్నారు. దీంతో ప్రజల జీవన శైలీ, ఆహార పదార్దాల తయారీ, ఆహార నియమాలలో అనేక మార్పులు వస్తున్నాయని ఆయన చెప్పారు. దీని వలన ప్రజలు బిపి, షుగర్ వంటి వ్యాధులకు గురౌతున్నారని ఆయన చెప్పారు. అవసరమైన వైద్య ఖర్చులు సామాన్య ప్రజానీకం భరించలేక అనేక అవస్దలు పడుతున్నారని ఆయన చెప్పారు. అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నెలనెలా వైద్య శిభిరంను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన చెప్పారు. డాక్టర్ కొల్లి అనుదీప్ మాట్లాడుతూ వంద రూపాయలకే సరిపడా బిపి, షుగర్ మందులను ఈ వైద్యశిభిరం ద్వారా ప్రజలకు అందించడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ వృక్షం డెవలపర్స్ కంపెనీ డైరక్టర్ హరనాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ తస్లీం ఫాతిమా సయ్యద్, డాక్టర్ హస్నుద్‌బాబా, డాక్టర్ పి.సుబ్బారావు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ వీరాచారీ, డాక్టర్ అహ్మద్, డాక్టర్ జిడుగు బ్రహ్మం, డాక్టర్ బి.నాగేశ్వరరావు, స్దానిక పిహెచ్‌సి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, డాక్టర్ సోందుమియా,నేలకొండపలి ్ల మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, నరసింహారావు, బెల్లం లక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసమే కందాళ ఫౌండేషన్

## వైద్య శిబిరంలో ఎమ్మెల్యే కందాళ

***తిరుమలాయపాలెం,జనవరి 8, ప్రభాతవార్త :*** ప్రజలకు సేవ చేయడం కోసమే కందాళ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం సుబ్లేడు, హస్నాబాద్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. హస్నాబాద్‌లో పసలాది నగేష్, అన్నబత్తుల సుజాతలను పరామిర్శించారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజున సుబ్లేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరే ఇతర రంగంలో లేదన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టమొచ్చినా అర్ధరాత్రి తలుపుకొట్టిన అండగా





ఉంటానని తెలిపారు. తొలుత కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు మిఠాయిలు, స్వీట్లు పంచి పెట్టారు. ప్రసూన హాస్పటల్ చైర్మన్ డా॥ కె కిషోర్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో వైద్య సిబ్బంది టి అరుణ్‌సింగ్, రమయేస్, సాయిచంద్, శశివర్ధన్,కెవిఎస్ చౌహాన్, కెవి రామన్‌లు వైద్య సేవలు అందించగా మడలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు అత్యధిక సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళకి గ్రామస్దులు నృత్యకోలాటం నడుమ బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్, కృష్ణ, సర్పంచులు సంజీవయ్య, , మందా నాయక్, బండ్ల సురేష్, విజయ, గ్రామ శాఖ అద్యక్షుడు పోలేపొంగు రామచంద్రు, వెంకటేశ్వర్లు, పాల వెంకన్న, ఆర్మీ రవి, బానోతు నంద, కార్యకర్దలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



***తుర్కపల్లి ప్రభాతవార్త:*** తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామానికి చెందిన కుందారం వీరాచారి అనారోగ్యంతో మీతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ మృతిని కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ర్యాకల రమేష్‌యాదవ్, వంకరి నారాయణ, చంద్రరెడ్డి, హరేంద్ర, శ్రీరామ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన శ్రీనివాస్



***తుర్కపల్లి ప్రభాతవార్త:*** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన బినారం నరసింహులు ఓబిసి మోర్చా తుర్కపల్లి మండల అధ్యక్షుని తండ్రి ఆకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బరిగే మహేందర్, గంధమల్ల గ్రామం శాఖ అధ్యక్షులు బినారం కనకయ్య, నాగయపల్లి శంకర్, శ్రీగిరి వెంకటేష్, జూపల్లి రాజయ్య, నాగపురి శోభన్‌బాబు, రాందాస్, ఇటికాల మహేష్, బోల జాంగిర్, షాగ నరసింహులు, తోడేటి జాంగిర్, ఇంద్రనగరం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు చీకోటి కనకయ్య, మోర ఇస్తారి, మామిడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమం, అభివృద్దే సిఎం కేసిఆర్ ధ్యేయం:కందాళ



***నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:*** ప్రజా సం క్షేమం, అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ప్రజల అభీష్టం నెరవేర్చడమే ప్రజా సేవకుడిగా తన వంతు భాద్యతగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. గువ్వలగూడెం వద్ద జాతీయ రహదారి పై అండర్ పాస్ బ్రిడ్జిని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మంజూర్ చేయించారు. ఇందుకు గాను ఆదివారం రాత్రి గువ్వలగూడెం గ్రామం నందు గ్రామ బిఆర్ఎస్ పార్టీ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేసారు. అంతకు ముందు గ్రామంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ సమావేశంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎల్లవేళ్ళలా అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, బొలికొండ వెంకటనారాయణ, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, తుళ్ళూరి వెంకటేశ్వర్లు, గారపాటి నర్సింహారావు, అనగాని నర్సింహారావు, తుళ్ళూరి మోహనరావు, గువ్వలగూడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన పథకంను వినియోగించుకోండి

***కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:*** ఆయుష్మాన్ భారత్ అభియాన్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంను గ్రామీణ ప్రాంతాల ప్రజలు, పట్టణ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ కోరారు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఆదివారం ఈ మేరకు ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఈ పథకం క్రింద రూ.5లక్షల వరకు హెల్త్ కార్డు దిగువన ఉన్న కుటుంబాలకు రూ.5లక్షల కవరేజీతో 3రోజులు ఉచిత ఆస్పత్రి ఖర్చులు పొందవచ్చునన్నారు.16సంవత్సరాల నుండి 59సంవత్సరాలు వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

***జనగామ టౌన్, జనవరి8 ప్రభాతవార్త :*** ప్రభుత్వ ఎయిడెడ్ ఏబీవీ హైస్కూల్ 1980-81 బ్యాచ్‌యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం స్థానిక కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గతంలో జరిగిన సంఘటన స్మరించుకుని ఆనందం పొందారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు రావడం గొప్ప విశేషమని స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం శోభకిరణ్ పూర్వ హెచ్‌ఎం వేణుమాధవ్ పూర్వ ఉపాధ్యాయులు సోమయ్య, ఆర్గనైజర్స్ గోపిశెట్టి శ్రీనివాసులు, బుస్సా లింగం, ఎర్రం సత్యనారాయణ,పబ్బ విజయ్, సాధిక్ థామస్, పత్తి యాదగిరి, చంద్రమౌళి, మాధవి, ఉదయశ్రీ, స్వరూప, విజయలక్ష్మీ, వాని తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయానికి పోటెత్తిన భక్తజనం

## -కన్నులపండువగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో నిండిపోయింది. దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామనామమంతా మారుమ్రోగింది. అనేక మంది దంపతులు శ్రీస్వామి వారి ఆర్జిత సేవల్లో పాల్గొని తరించారు. అభిషేకం, గోత్రనామార్చనలు చేయించుకున్నారు. అనంతరం శ్రీస్వామి వారి నిత్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా దేవస్థాన ప్రాంగణంలోని భద్రమహర్షి దేవాలయం, శ్రీలక్ష్మీతాయారమ్మతల్లి, శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ఈ నెల 12న జిల్లాకు సీఎం కేసీఆర్

## - నూతన సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభం

## - వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఎట్టకేలకు ఈ నెల 12వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రానున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జనవరి నెలలో నూతనంగా మరో 3 సమీకృత జిల్లాకలెక్టరేట్‌లను ప్రారంభం కానున్నాయి. ఈ నెల 12వ తేదీన ఉదయం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించిన తరువాత అదే రోజు మద్యాహ్నం సమయంలో భద్రాద్రి కొత్తగూడెం నూతన కలెక్టరేట్‌ను సీఎం ప్రారంభించనున్నారు. ఈ మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదివారం రాత్రి కలెక్టర్ అనుదీప్‌తో కలిసి పనులను పరిశీలించారు. జిల్లా అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌ను ప్రారంభించేందుకు వస్తున్న సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు అనిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీఎం పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# విజయవంతంగా 6కే రన్

## - ప్రారంభించిన జిల్లా ఎస్పీ వినీత్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 8 - ప్రభాతవార్త:*
రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకల నిర్వహణ సందర్భంగా ఆదివారం నాడు 6కే రన్‌ను నిర్వహించారు. కొత్తగూడెం అర్బన్ సెంట్రల్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ రన్ కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు చేరుకుంది. ఈ రన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, డీఎస్పీ వెంకటేశ్వరబాబులు పాల్గొని పాఠశాల పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రన్‌లో పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 500 మంది విద్యార్థులు పాల్గొని 6కే రన్‌ను విజయవంతం చేశారు. జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. అన్ని టౌన్‌ల సీఐలు, ఎస్సైలకు, పోలీస్ యంత్రాంగానికి, సింగరేణి యాజమాన్యానికి, అటవీ శాఖకు, పత్రికా సోదరులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, వివిధ స్కూల్ నుంచి విచ్చేసిన విద్యార్థులకు సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గౌతమ్ పారేకర్, కృపాకర్, సాయికృష్ణ, డాక్టర్ మాలతి, డాక్టర్ రోజా కిరణ్, ఎటల్‌జే ప్రవీణ్, పీఈటీ కవిత, వైస్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.






# ఆశాల సేవలు మరువలేనివి

## జిల్లా 3వ మహాసభలో మంత్రి పువ్వాడ

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త :*
ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనిని,వారు అందిస్తున్న సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ కెవి యూనియన్ ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం (ఆశా) ఖమ్మం జిల్లా 3వ మహాసభకు వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రజలకు ఆశాలు అందిస్తున్న సేవలు మరువలేనివి. సొంత అక్కగా, చెల్లిగా ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు ఆయా ఇంటింటికి అందిస్తు వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారన్నారు. ముఖ్యంగా కోవిడ్ కాలంలో మీరు అందించిన సేవలు మరువలేనివి. మీరు లేకుంటే కోవిడ్ క్లిష్ట పరిస్థితులలో లక్షల మంది ప్రాణాలను కాపాడి ఆశాల సేవలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిదని చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పరీక్షలు, మందులు అందజేయబడుతున్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా పేదలు అత్యధికంగా నివసించే బస్తీలలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి పేదల ముంగింటికి ప్రభుత్వ వైద్య సేవలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో కూడా సుమారు 56రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళి కేవలం పరీక్షలు కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ. కోట్ల వ్యయంతో అత్యాధునిక పరికరాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలులో స్మార్ట్ ఫోన్‌లు, ఆశా వర్కర్‌లకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. టీఆర్‌ఎస్‌కెవి రాష్ట్ర నాయకులు రాంబాబు, జిల్లా అధ్యక్షురాలు కరుణ, నాయకులు పాల్వంచ కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రకాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8:*
అన్ని రకాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై అన్ని పార్టీల నుండి పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. అభిమానంతో పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా చూసుకుంటానని, అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆర్.వెంకటరెడ్డి, జావీద్‌పాషా, హర్షవర్ధన్, శ్రీను, గణేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

